
# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 30, జనవరి 2026 | 16 పేజీలు






సమ్మక్కను గద్దెపైకి తీసుకొస్తున్న దృశ్యం

నిండు పున్నమివేళ జాబిలమ్మగా సమ్మక్క తల్లి దర్శనం

గద్దెలపై సమ్మక్క ఆగమనం..

పున్నమి వేళ మహా ద్భుతం

వనదేవత నామస్మరణతో మారు మోగిన మేడారం

# గద్దెలపై కొలువుదీరిన.. సమ్మక్క











ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త

పసుపు కుంకుమలే ఆ తల్లి రూపం... బెల్లమే బంగారమైన నిలువెత్తు దైవం.. బండారే బాసటగా నిలిచిన ధైర్యం.. జంపన్న వాగుల జలకాలే మంత్రం.. సమ్మక్క గద్దెల్లో పూనకాలే తంత్రం... చెట్టు.. పుట్టా... పిట్టా.. వాగువంకలే దైవాలుగా జనులంతా సమ్మక్క సారక్క జాతర బాటే... అందరి నోట సమ్మక్క సారలమ్మ నామస్మరణ మాటే...

దక్షిణ భారత కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారంలో ఇప్పటికే గద్దెపై సారలమ్మ, గోవిందరాజులు, పగిడిద్దరాజు కొలువుదీరగా గురువారం అర్ధరాత్రి వరాల తల్లి సమ్మక్క ఆగమనం జరిగింది. చిలుకలగుట్ట నుంచి కుంకుమ భరణి రూపంలో ఉన్న అమ్మవారిని గద్దెపై తీసుకొచ్చి ప్రతిష్టించారు. సమ్మక్క రాకతో మేడారం జాతరలో పరిపూర్ణమైన కీలక ఘట్టం పూర్తయింది. భారీ బందోబస్తు మధ్య గద్దెల ప్రాంగణానికి పూజారులు ప్రయాణించారు. రోడ్డుకు ఇరువైపులా లక్షలాది మంది భక్తజనసందోహం.. ఇసుకేస్తే రాలనంత

2 లో..

## మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియను నిశితంగా పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ



నేటితో ముగియనున్న గడువు.. సిబ్బంది అప్రమత్తంగా

ఉండాలని ఆదేశం

పారదర్శకంగా, నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించాలి

16 లో..

## నేడు విద్యాసంస్థలకు సెలవు



2లో...

ప్రత్యామ్నాయంగా రెండో శనివారం పనిదినం..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి గాంచిన మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ జాతరను

# గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క

(మొదటి పేజీ తరువాయి..)

జనంతో.. ఈ ఘట్టం చూడటానికి రెండు కళ్ళు సరిపోవు.

**మాఘ శుద్ధ పౌర్ణమి వేళ గద్దెపై కొలువుతీరిన సమ్మక్క తల్లి..**రూపమే లేని వనదేవతల కుంభ మేళాలో గురువారం సమ్మక్క తల్లి గద్దెపై ప్రతిష్టతో మేడారంలో మహోన్నత ఘట్టానికి వేడుకగా నిలిచింది.కోరిన వరాలు ఇచ్చే వరాల తల్లిసమ్మక్క రాక సందర్భంగా మేడారంలోని ఆమె గుడిని శుద్ధి చేశారు.మామిడి తోరణాలు కట్టారు. ఆవరణ మొత్తం ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలతో నృత్యాలు చేస్తూ రంగురంగుల ముగ్గులు పెట్టారు.సమ్మక్క రాక సందర్భంగా ముందుగా వనం (వెదురు కర్రలను) గద్దె పై ప్రతిష్టించారు. జాతరలో వనం ( వెదురు) కు విశిష్టత ఉంది.వనం అంటే ఆదివాసీ భాషలో అడవి అని అర్థం ఈ వనం నుండి తల్లులు గద్దెల పైకి వస్తారు

కాబట్టి ముందుగా ఏపుగా ఎరిగిన వెదురు కర్రలను ఆదివాసీ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి సమ్మక్క గద్దె వద్దకు తీసుకు వచ్చి ప్రతిష్టించారు.కాకతీయ రాజులను ఎదిరించి నిలిచిన ధీశాలి. ఆత్మవిశ్వాసమే ఆయుధంగా పోరాటం సాగించిన అడవి బిడ్డ శౌర్యపరాక్రమాలకు నిలువెత్తు రూపం అయిన ఆ తల్లి సమ్మక్క ప్రతిరూపంగా భావించే కుంకుమభరిణెను చిలకలగుట్ట నుండి అధికార లాంచనాలతో, గిరిజన సంప్రదాయాలతో గద్దె మీదకు తీసుకువచ్చారు.కాకతీయ రాజులతో పోరాడి వీరమరణం పొందినప్పటికీ తన వాళ్లను ఆశీర్వదించేందుకు రెండేళ్లకోమారు జనబాహుళ్యంలోకి వచ్చే సమ్మక్క తన బిడ్డలను చల్లగా దీవించి శుభ ఘడియ ఇదే..

సమ్మక్క ఆగమనం సందర్భంగా తల్లి గౌరవార్థం జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ గాలిలో మూడు రౌండ్ల కాల్పులు జరిపారు.ఆదివాసీలు ప్రత్యేక పూజలు, ఆటల పాటలతో స్వాగతం పలికారు అమ్మవారికి మంత్రులు, ఉన్నతాధికారులు కూడా స్వాగతం పలికారు.ఆదివాసీ పూజారులు కొమ్మ బూరలు ఊదుతూ, డోలు వాయిద్యాలతో గద్దెపై ప్రతిష్టించారు .సమక్క తల్లి గద్దెపైకి చేరడంతో భక్తుల సంఖ్య ఒక్క సారిగా భారీగా పెరిగింది.నాలుగు రోజుల పాటు జరిగే మేడారం మహాజాతరకు ఇప్పటికే భక్తులు పెద్ద సంఖ్య లో తరలివచ్చారు.వన దేవతల దర్శనానికి వచ్చిన భక్తులు జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్నారు.ఇప్పటికే గద్దెల దగ్గర భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగిపోయింది. మేడారం పరిసర ప్రాంతాలు గూడారాలతో నిండుకున్నాయి. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుంచి భక్తులు పెద్దఎత్తున రావడంతో కిలోమీటర్ల కొద్ది వాహనాలు బారులు తీరాయి.

**పున్నమి నాడు నిండు జాబిలిగా సమ్మక్క తల్లి దర్శనం**

అడవి బిడ్డల అపురూపమైన జాతర .. కొండా కోనా పరవశించే జాతర ... మేడారం మహా జాతర. సారలమ్మ గద్దెలపై కొలువుతీరటంతో ఊపందుకున్న జాతరలో చిలకలగుట్ట నుండి డోలు, కొమ్ము వాయిద్యాల చప్పుళ్ళతో , అధికార యంత్రాంగ హడావిడితో , గాలిలోకి కాల్పులు జరిపి ఆ తల్లికి స్వాగతం పలుకగా సమ్మక్క కుంకుమ భరిణె రూపంలో గద్దెలపై కొలువు తీరింది.

**పతాక స్థాయికి చేరుకున్న మేడారం మహా జాతర**

సమ్మక్క తల్లి ఆగమనంతో జాతర పతాకస్థాయికి చేరుకుంది.ఆ తల్లి ఆగమనం చూసేందుకు మేడారంలో భక్తజనకోటి ఆత్రుతగా ఎదురు చూశారు.సాయంత్రం చిలకలగుట్ట నుంచి సమ్మక్కను గిరిజన పూజారులు ఆదివాసీ ఆచార సంప్రదాయాల ప్రకారం గద్దెపైకి తీసుకురానున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. సమ్మక్క కోరి కొలిచిన వారి కొంగు బంగారం ఆ తల్లి అధికార లాంచనాలతో, గిరిజన సంప్రదాయాలతో గద్దె మీదకు సమ్మవ్కన దేవతలు నామస్మరణతో ప్రతిధ్వనిస్తున్న వనాలు. శతాబ్దాలుగా తనను నమ్మిన భక్తులకు వరాలిచ్చే తల్లిగా భాసిల్లుతున్న సమ్మక్క ఆశీర్వాదం కోసం భక్తులు బారులు తీరారు. తల్లీ బిడ్డలు ఒకచోట చేరి కనికరించే శుభ ఘడియ కోసం నిరీక్షి ంచిన వారికి సమ్మక్క గద్దెపైకి వచ్చిన ఆ మధుర క్షణాలను మనసులో పదిలపరుచుకున్నారు. వనదేవతల నామస్మరణతో కొండలు,గుట్టలు, వాగులు వంకలు ప్రతిధ్వనించాయి. సమ్మక్క పూజారులు చందా బాబురావు, సిద్ధబోయిన మునీందర్, మహేశ్, లక్ష్మణ్‌రావు, కొక్కెర కృష్ణయ్య ఆధ్వర్యంలో వడ్డెలు నేడు ఉదయం వేకువజామునే మేడారంలోని సమ్మక్క ఆలయంలో పూజలు నిర్వహిస్తారు. అందరూ కలిసి సమీపంలోని అటవీ ప్రాంతానికి వెళ్లి కంకవనాన్ని డప్పు చప్పుళ్లతో తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. గద్దెను శుభ్రం చేసి ముగ్గులు వేస్తారు. ఆ తర్వాత వారు చిలకలగుట్టకు వెళ్తారు.

**గాల్లోకి కాల్పులు జరిపి తల్లికి అధికారుల స్వాగతం**

సమ్మక్క రాక సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సైతం అంతా చిలకలగుట్ట వద్దనే వేచి ఉన్నారు.చిలకలగుట్ట నుంచి సమ్మక్క పూజారులు కుంకుమ భరిణెను తీసుకొని కిందకు వస్తున్న సమయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ గాల్లోకి కాల్పులు జరిపారు. ఆ తుపాకీ శబ్దాలే సమ్మక్క ఆగమనానికి సంకేతం. ఇక ఆ క్షణం నుంచి ప్రతి ఘడియా అద్భుతంగా తోచింది.దారికి ఇరువైపులా రంగు రంగుల ముగ్గులు వేసి తల్లికి స్వాగతం పలికారు.

నిండు పున్నమి వేళ జాబిలమ్మగా సమ్మక్క రాత్రి 9:45గంటలకు గద్దెలపై ఆశీనులై భక్తులకు దర్శనం ఇచ్చింది.ఆ మరుక్షణం నుంచి మొక్కుల చెల్లింపులు ప్రారంభమయ్యాయి. తల్లి మనసారా ఇచ్చే ఆశీర్వాదాల కోసం భక్త జనం పోటెత్తింది. వన దేవతలకి కేంద్ర బొగ్గ గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి,కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖా మంత్రి జువల్ ఓరం,టీపిసిసి మహేష్ కుమార్ గౌడ్,సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, అడ్లూరి లక్ష్మణ్,వాకిటి శ్రీహరి,నాయిని రాజేందర్ రెడ్డి, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులుజాటోత్ హుస్సేన్ నాయక్,మంత్రి సీతక్క ,మంత్రి కొండా సురేఖ, నిరుపమ సుకర్ష,డిజిపి విక్రమ్ సింగ్ మన్,జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఇతర శాఖల ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఎదురుకోళ్లు, శివసత్తుల చిందులు, పూనకాలతో మేడారంలో ఆ తల్లిని ఆహ్వానిస్తూ ఆవాహనం చేసుకున్న మనోహరదృశ్యాలు ఎప్పటికీ మదిలో పదిలమే.

# లంచం ఇస్తేనే... డెత్ సర్టిఫికెట్

**కొడుపుంజులవాగు గ్రామపంచాయతీలో దారుణం**

**తండ్రి మృతితో కుంగిన కుటుంబం**

**డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్న గ్రామపంచాయతీ అధికారులు**

**రైతు బీమా అడ్డంకిగా మారిన డెత్ సర్టిఫికెట్**

**పాల్వంచ టౌన్, జనవరి 29 ప్రభాతవార్త:** అసలే ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉంది... ఆరుగాలం కష్టించి దేశానికి వెన్నుముకగా నిలుస్తున్న రైతన్న మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఉండేందుకు ప్రభుత్వం రైతుబీమాను ప్రవేశపెట్టి ఆదుకుంటుంది... ఆ బీమా డబ్బులు వస్తే తమకు ఆసరాగా ఉంటాయని ఆశించిన ఆ కుటుంబానికి పంచాయతీ అధికారుల రూపంలో చేదు అనుభవం ఎదురయింది. తన తండ్రి చనిపోయాడు.. తమకు డెత్ సర్టిఫికెట్ ఇవ్వాలని వేడుకున్నా కానీ సదరు పంచాయతీ అధికారులు పెడచెవిన పెట్టి మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. ఇదేమిటని అడిగితే తమకు లంచం ఇస్తే ఖచ్చితంగా సర్టిఫికెట్ ని చేతిలో పెడతామని అతి దారుణంగా మాట్లాడుతున్నారు. అధికారుల తీరుపై ఆ రైతు కుటుంబం మరింతగా కృంగిపోతుంది... పంచాయతి అధికారులు తీరుపై స్థానికృతి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కొడుపుంజులవాగు గ్రామపంచాయతీలో దారుణం...**

పాల్వంచ మండలంలో పంచాయతీ అవకతవకలు బట్టబయలు....ప్రజలకు సేవ చేయాల్సి న పంచాయతీ.. బాధిత కుటుంబానికి శిక్షగా మారిందా?గుడిలో దేవుడు వరమిచ్చినా..పూజారి ప్రసాదం ఇవ్వనట్టుగా గ్రామపంచాయతీ నిర్వాహకంమరణ వాంగ్మూలన సర్టిఫికెట్‌కు 'మొక్కుబడి' అడుగుతున్నారని రైతు ఆవేదన. పాల్వంచ మండల పరిధిలోని కొడుపుంజులవాగు గ్రామపంచాయతీలో చోటుచేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీస్తోంది.గుడిలో భక్తుడికి దేవుడు వరమిచ్చినా,పూజారి ప్రసాదం ఇవ్వనట్టుగా గ్రామపంచాయతీ నిర్వాహకం వ్యవహరిస్తోందని బాధిత రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది.కొడుపుంజులవాగు గ్రామానికి చెందిన భుక్యా బాలు / దువ్వ కాలం ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆయన కుమారుడు భుక్యా సములు / బాలు,తండ్రి మరణానంతరం తండ్రి పేరిట ఉన్న సర్వే నెం. 81/13/2లోని 2 ఎకరాలు 24 గుంటల భూమికి పట్టా పాస్‌బుక్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన మరణ వాంగ్మూలన (డెత్) సర్టిఫికెట్ కోసం గ్రామపంచాయతీ అధికారులను సంప్రదించారు.అయితే,సంబంధిత అధికారులు "జేబు నిండితేనే సర్టిఫికెట్ చేతికి వస్తుంది" అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని రైతు వాపోతున్నారు.ముఖ్యంగా రైతు బీమా పథకానికి అప్లై చేసుకోవాలంటే అత్యవసరంగా అవసరమైన డెత్ సర్టిఫికెట్‌ను ఇవ్వడంలో ఆలస్యం చేస్తూ, మొక్కుబడి చెల్లిస్తేనే సర్టిఫికెట్ ఇస్తాం అనే నయవంచనకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు.తండ్రి చనిపోయిన బాధలో ఉన్న కుటుంబానికి ఆసరాగా నిలవాల్సి న గ్రామపంచాయతీ వ్యవస్థ,అదే కుటుంబానికి కంటతడి పెట్టించే విధంగా వ్యవహరిస్తోందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవహారంలో పంచాయతీ సెక్రటరీ మోనం వెనుక దాగి ఉన్న నిజం ఏమిటి? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**గ్రామపంచాయతీ అధికారుల తీరుపై ఆగ్రహం...**

ఇక గ్రామపంచాయతీలో లైటింగ్, శానిటైజేషన్, ట్రాక్టర్ మెయింటెనెన్స్, గుమస్తా, హెల్పర్ల జీతాలు, వంటి అంశాల్లోనూ వాస్తవాలు-అవాస్తవాలు ఉన్నాయా అనే విషయంపై సమగ్ర విచారణ జరగాలన్న డిమాండ్ వినిపిస్తోంది. పాల్వంచ మండల పరిధిలో బోర్డులు కూడా లేని గ్రామపంచాయతీలు ఎన్నో ఉండగా,అధికారులపై ఫిర్యాదులు ఇచ్చినా ఫలితం శూన్యంగా మారుతోందని ప్రజలు వాపోతున్నారు.ప్రజా సేవ కోసం ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయాలు.. ప్రజలను వేధించే కేంద్రాలుగా మారాయా? గ్రామసభలు నిజంగా జరుగుతున్నాయా? అనే ప్రశ్నలు ప్రజల్లో కలవరాన్ని రేపుతున్నాయి.జిల్లా అధికారులు స్పందించి,బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు, కొడుపుంజులవాగు గ్రామపంచాయతీ వ్యవహారాలపై తక్షణమే విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

**ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా...**

నేను కొత్తగా బాధ్యతలు చేపట్టాను. ఈరోజే నా దృష్టికి వచ్చింది. ఈరోజే నాతో మాట్లాడారు. ఈ విషయంపై ఫాలోఅప్ చేసి సర్టిఫికెట్ వచ్చేలా చూస్తాం... గుమస్తాలకు కూడా ఆదేశాలు చేసాము. మరల తప్పిదం కాకుండా చూస్తాం. పంచాయతీలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తాం...

# ప్రచారం ఫుల్... పని నిల్

**జాతర లో ఖాకీల ఓవర్ యాక్షన్**

**మేడారం, ప్రభాతవార్త, జనవరి 29:** మేడారం సమ్మక్క,సారలమ్మ జాతరలలో పోలీసుల ఓవర్ యాక్షన్ తో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జాతరలో భక్తులతో ఫ్రెండ్లీగా ఉంటూ జాతరను విజయవంతం చేస్తాం అని ప్రకటనలు చేసిన పోలీసుల మాటలు గాలి మాటలుగానే మిగులుతున్నాయని భక్తులు విమర్శిస్తున్నారు. సమ్మక్కను చిలుకల గట్టు నుంచి గద్దెకు చేర్చే క్రమంలో పోలీసులు వ్యవహరించిన విధానంతో సాధారణ భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమ్మక్కను గద్దెకు చేర్చే క్రమంలో పోలీసులు పూర్తిగా విఫలం అయ్యారు. భక్తులను కంట్రోల్ చేయడంలో పోలీసులు విఫలం కావడం సమ్మక్కను గద్దెకు చేర్చే క్రమంలో పూజారులు తీవ్రంగా శ్రమించారు. సమ్మక్క గద్దెకు చేరిన అనంతరం వెదురు కర్రలను తీసుకునేందుకు భక్తులు ఒక్కసారిగా ఎగబడటంతో చేసేదేమీ లేక పోలీసులు చూస్తూ ఉండి పోయారు. కొంత మంది పోలీసులు కూడా వెదురుకోసం ఎగబడటం కొసమెరుపు. భక్తులు ఒక్కసారిగా దూసుకురావడంతో సమ్మక్క గద్దె వద్ద గందరగోళ పరిస్థితి ఏర్పడింది. అనంతరం తేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. పోలీసుల భద్రత వైఫల్యంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

# నేడు విద్యాసంస్థలకు సెలవు..

(మొదటి పేజీ తరువాయి..)

పురస్కరించుకుని జిల్లాలోని విద్యార్థులకు కలెక్టర్ శుభవార్త చెప్పారు. జాతర రద్దీ మరియు భక్తుల సౌకర్యార్థం నేడు శుక్రవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ మరియు ప్రైవేటు విద్యాసంస్థలు.ప్రత్యామ్నాయ పనిదినం ఈ సెలవుకు బదులుగా ఫిబ్రవరి 14వ తేదీ (రెండో శనివారం) పాఠశాలలు, కళాశాలలు యథావిధిగా పనిచేయాలన్నారు.జాతర సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా మరియు స్థానిక ప్రజలు మొక్కులు చెల్లించుకునేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని విద్యాశాఖ అధికారులు మరియు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఈ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# వైభవంగా శ్రీమహాదేవ స్వామి పంచమ వార్షికోత్సవం

**రఘునాథపల్లి, జనవరి 29 ప్రభాతవార్త :** రఘునాథపల్లి మండలకేంద్రంలోని శ్రీ మహాదేవస్వామి ఆలయంలో గురువారం పంచమవార్షికోత్సవం వైభవంగా జరిగింది. ఈసందర్భంగా పూజారులు దేవగిరి సంతోష్ శర్మ, దేవగిరి శ్యామ్‌శర్మ, ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. పరమశివుడికి ప్రజలందరి ఆశీస్సులు ఉండాలని అర్చనలు ప్రత్యేక పూజలు, హోమం ఏర్పాటు చేశారు. దీంతో ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. గుడి నిర్మించి ఐదుసంవత్సరాలు పూర్తి కావడంతో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశామని నిర్వాహకులు కూరేళ్ల ఉపేందర్ గుప్తారేణుక



దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, గందె వీరయ్య, తుమ్మలపల్లి సోమేశ్వర్, కోళ్ల రవి గౌడ్, పేర్ని రవి కురుమ, గందె రవీందర్, కూరెళ్ళ గౌరీ శంకర్, పోకల వెంకటరమణ, కూరెల్ల చిన్న ఉపేందర్, బచ్చు వేణు, బచ్చు మురళి, బచ్చు చిరంజీవులు, బచ్చు శ్రీనివాస్, పుల్లూరి మణికంఠ, సాయిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, గందె రాజలింగం, పోకల హరిప్రసాద్ భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘన్‌పూర్ మున్సిపల్ ఎన్నికలకు 60నామినేషన్ల దాఖలు

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 29 ప్రభాతవార్త** స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మొత్తం 18వార్డులకు గాను వివిధ పార్టీల అభ్యర్థులతోపాటు స్వతంత్ర్య అభ్యర్థులను కలుపుకుని గురువారం రోజున 60నామినేషన్లు దాఖలు అయినట్లు స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈనెల 28 బుధవారం నుంచి నామినేషన్ల పర్వం మొదలు కాగా, బుధవారం కాంగ్రెస్‌పార్టీకి చెందిన అభ్యర్థి ఒక నామినేషన్ దాఖలు చేయగా, గురువారం రోజున 18వార్డులకు గాను 55మంది అభ్యర్థులు 59నామినేషన్లు దాఖలు చేశారు. కాగా, పార్టీల వారీగా నామినేషన్ల దాఖలు వివరాలు ఇలా ఉన్నాయి.. బీఆర్‌ఎస్ పార్టీనుంచి ఒక నామినేషన్ దాఖలు కాగా, బీజేపీ పార్టీనుంచి 16నామినేషన్లు దాఖలు చేయగా, సీపీఐ(ఎం) పార్టీ తరుపున మూడునామినేషన్లు, కాంగ్రెస్‌పార్టీ తరుపున 29నామినేషన్లు, బీఆర్ఎస్ పార్టీ తరుపున 19నామినేషన్లు దాఖలు కాగా, రికగ్నైజ్డ్ పార్టీస్ తరుపున మూడు నామినేషన్లు, స్వతంత్ర అభ్యర్థులు మూడు నామినేషన్లు దాఖలు చేశారు. బుధవారం ఒక నామినేషన్, గురువారం 59నామినేషన్లతో మొత్తం 60నామినేషన్లు దాఖలు అయినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

# మన్నాన్‌పల్లి జాతరను మరింత అభివృద్ధి చేసుకుందాం

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

**బచ్చన్నపేట, జనవరి 29 ప్రభాతవార్త :** బచ్చన్నపేట మండలంలోని మన్నాన్‌పల్లి జాతరకు తరలివచ్చిన భక్తులు ప్రశాంత వాతావరణంలో తల్లులను దర్శించుకోవాలని, వన దేవతల దీవెనలతో ప్రజలు సుఖ శాంతులతో జీవించాలని మండలపార్టీ నాయకులతో కలిసి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మన్‌సాన్‌పల్లి సమక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కోసం గ్రామ పంచాయతీ పరిధిలోకి తీసుకొని అభివృద్ధి దిశగా కృషి చేద్దాం అన్నారు. భక్తులకు త్రాగునీటి సరఫరా





సౌకర్యాలను, అలాగే తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్యం రోడ్ మరమ్మతులు హైమాస్ ఫ్లడ్‌లైట్లు వంటి అభివృద్ధి పనులను ఏర్పాటు చేస్తేనే జాతరకు భక్తులసంఖ్య పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తల్లులను దర్శించుకున్నారు. మినీ సమ్మక్క సారలమ్మ జాతరలో శాశ్వత నిర్మాణాలు చేపట్టి వచ్చే జాతర నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని పేర్కొన్నారు. జాతరకు పెద్దఎత్తున భక్తులు తరలివస్తారని ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గీస సందీప్, మాజీ సర్పంచ్ పంజాల తారా శ్రీధర్‌గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, జాతర కమిటీ, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఆర్టీసీ ఎండి వై. నాగిరెడ్డి

**జనవరి 29, ప్రభాతవార్త,** హన్మకొండ టౌన్ :మేడారం జాతరను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రవాణా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు టీజీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వై. నాగిరెడ్డి, ఐపీఎస్ గురువారం వరంగల్ ట్రైసిటీ (వరంగల్, హనుమకొండ, కాజీపేట) ప్రాంతాల్లో పర్యటించారు. మేడారం వెళ్లే భక్తుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్సు క్యాంపులను ఆయన సందర్శించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు .క్షేత్రస్థాయి పరిశీలన – ముఖ్య అంశాలు:

సమగ్ర తనిఖీ: హనుమకొండలోని ప్రధాన బస్ స్టేషన్ తో పాటు, కాజీపేట మరియు వరంగల్‌లో ఏర్పాటు చేసిన తాత్కాలిక పాయింట్లను ఎండీ సందర్శించారు. బస్సుల రాకపోకలు, క్యూ లైన్ల నిర్వహణను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ప్రత్యేక ఆదేశాలు ఎండి



జారీ చేశారు. భక్తులు గంటల తరబడి వేచి ఉండకుండా, బస్సులు నిరంతరం అందుబాటులో ఉండేలా పక్కా ప్రణాళికతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు పిల్లలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక బస్సు క్యాంపుల వద్ద చలువ పందిళ్లు, తాగునీరు మరియు ప్రాథమిక చికిత్స కేంద్రాలను నిరంతరం అందుబాటులో ఉంచాలని సూచించారు. జాతర ముగిసే వరకు అధికారులు, డ్రైవర్లు మరియు కండక్టర్లు సమన్వయంతో పనిచేసి భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ.. "మేడారం జాతర భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీజీఎస్‌ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు రవాణా పరంగా ఎలాంటి కష్టాలు కలగకూడదన్నదే మా ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉన్నందున, రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను సిద్ధం చేశాం. భక్తులు ఆర్టీసీ సేవలను వినియోగించుకుని సురక్షితంగా ప్రయాణించాలి" అని కోరారు. ఈ పర్యటనలో వరంగల్ రీజనల్ మేనేజర్ దర్శనం విజయభాను, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భానుకిరణ్, డిపో మేనేజర్లు బి. ధరమ్‌సింగ్, పి. అర్పిత, యం. రవిచంద్ర, పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### మృతుల కుటుంబాలకు 10వేల ఆర్థికసాయం



**నర్మెట, జనవరి 29 ప్రభాతవార్త :** నర్మెట మండలంలోని ఆగాపేట గ్రామంలో అనారోగ్య కారణంగా మరణించిన గొరబోయిన జంపన్న, బొడ్డ లక్ష్మీ మరణించగా, వారి భౌతిక కాయాలకు ఆగాపేట సర్పంచ్ డా.పగిడిపాటి రాజు, ఉపసర్పంచ్ సొక్క అనిల్‌కుమార్ నివాళులర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మృతుల కుటుంబలకు ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ గొరబోయిన కళ్యాణి రాజు, రాజబోయిన జహంగీర్, వల్లంపట్ల చిరంజీవి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మెదబోయిన రాజు, పోలురాజు, గొరబోయిన కుమార్, గొరబోయిన రాజ్ కుమార్, మెదబోయిన ఆంజనేయులు, బోయిని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### అధికారుల లాంఛనాలతో సమ్మక్క గద్దెకు చేరిక

**ఆత్మకూరు ప్రభాతవార్త జనవరి 29**



వనదేవతలైన సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా సమ్మక్కను గద్దెకు చేర్చే కార్యక్రమం గురువారం అధికారుల లాంఛనాలతో భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిపి అంకిత్ కుమార్ తుపాకిని పేల్చి సంప్రదాయ లాంఛనాలను నిర్వహించారు. పూజారులు వేద మంత్రోచ్ఛారణలతో, భక్తిశ్రద్ధలతో సమ్మక్కకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య సమ్మక్కను గద్దకు తీసుకువచ్చారు. సమ్మక్క వస్తున్నారన్న సమాచారంతో లక్షలాది మంది భక్తులు ఒకేసారి అమ్మవారి ఎదురుగా చేరి కొబ్బరికాయలు, పూలు చల్లుతూ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు పూజారులను తాకేందుకు ముందుకు రావడంతో కొంతసేపు భక్తులు, పోలీసులు మధ్య తోపులాట చోటుచేసుకుంది. రోపాటి పోలీస్ బృందాలు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చాయి. అనంతరం అధికారులు, పోలీసులు కలిసి అశేష భక్తజన సందోహం మధ్య సమ్మక్కను గద్దెపైకి చేర్చారు. ఈ దృశ్యం భక్తులను భక్తి పరవశులను చేసింది.

### ఆర్టీసీ సేవలు భేష్

**జనవరి 29, ప్రభాతవార్త,** హన్మకొండ టౌన్ : ఆర్టీసీ సేవలు భేష్ అంటూ ప్రయాణికుల నుంచి విశేష స్పందన కనిపించింది. ప్రత్యేకంగా ఈసారి ములుగు గట్టమ్మ వద్ద ప్రయాణికులు గట్టమను దర్శించుకునేందుకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు ప్రత్యేక సేవా కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సేవా కేంద్రం లో ఆర్టిసి బస్సులు నిలపడానికి ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయడమే కాకుండా అక్కడ ప్రయాణికులకు త్రాగునీరు, వైద్య సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. ఈ పాయింట్ లో ప్రత్యేకంగా ప్రత్యేక స్థలంలో వద్ద ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. మొట్టమొదటిసారిగా ఈ ప్రత్యేక పాయింట్ ఇన్చార్జిగా మెదక్ రీజినల్ మేనేజర్ విజయ భాస్కర్ క్యాంప్ ఇంచార్జిగా, మరియు రంగారెడ్డి డిప్యూటీ రీజినల్ మేనేజర్ లక్ష్మీ ధర్మ ఇద్దరు పర్యవేక్షిస్తూ ప్రయాణికులు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వచ్చిన బస్సులను ఒక క్రమ పద్ధతిలో పెట్టిస్తూ ప్రయాణికులు ఎటువంటి ఇబ్బంది లేకుండా పంపిస్తున్నారు. వీరితోపాటు డిపో మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు ఈ క్యాంపును పర్యవేక్షిస్తు ప్రయాణికులకు సహకరిస్తున్నారు. గట్టమ్మ వద్ద మొట్టమొదటిసారిగా ప్రయాణికులకు ప్రత్యేక వసతులు కల్పించడంతో ప్రయాణికులు అత్యంత ఆనందంతో ఆర్టీసీ సేవలు భేష్ అని చేసిన హర్ష వ్యక్తం చేశారు.




# మేడారం విధులతో మూగబోయిన ప్రభుత్వ కార్యాలయాలు

## పలిమెలలో స్తంభించిన పాలన..!

**పలిమెల, జనవరి 29, ప్రభాత వార్త**

రాష్ట్రవ్యాప్తంగా మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర సందడి నెలకొంటుంటే, మరోవైపు ప్రభుత్వ కార్యాలయాలు మాత్రం జనం లేక, అధికారులు రాక వెలవెలబోతున్నాయి. జాతర నిర్వహణ కోసం వివిధ శాఖల అధికారులను మేడారం విధులకు కేటాయించడంతో పలిమెల మండలంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా స్తంభించిపోయింది. గత మూడు రోజులుగా కార్యాలయాలు ఖిమూగబోవడంతోఖి సాధారణ ప్రజల అవసరాలు తీరక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ప్రజా సేవలకు విఘాతం..**
**అధికారుల గైర్హాజరీ...**

మండలంలోని కీలకమైన తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం (ఎంపీడీఓ), వ్యవసాయ శాఖ వంటి కార్యాలయాల్లో ఉన్నతాధికారులు ఎవరూ అందుబాటులో లేరు. నిర్ణయాధికారం ఉన్న



అధికారులు జాతర విధుల్లో నిమగ్నం కావడంతో ఫైళ్లు కదలడం లేదు. కేవలం కింది స్థాయి సిబ్బంది మాత్రమే హాజరవుతున్నప్పటికీ, సర్టిఫికెట్ల జారీ లేదా సంతకాలు చేసే వారు లేకపోవడంతో పనులన్నీ పెండింగ్‌లో పడిపోయాయి.

**పనుల కోసం వచ్చి నిరాశతో**
**వెనుదిరుగుతున్న ప్రజలు...**

దూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసల కోర్చి కార్యాలయాలకు వస్తున్న ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. ధరణి సమస్యలు, భూ విక్రయాలు, భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చే రైతులకు తహసీల్దార్ లేకపోవడం పెద్ద అడ్డంకిగా మారింది. ధృవీకరణ పత్రాలైన కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, యువత కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. పింఛన్ సమస్యలైన వృద్ధాప్య, వితంతు పింఛన్ల కోసం వచ్చే వృద్ధులు అధికారుల గైర్హాజరీతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కనీస పరిపాలన ఉండాలి..**
**ప్రజల డిమాండ్...**

మేడారం జాతర రాష్ట్ర స్థాయి పండుగ కావడంతో అధికారులను వినియోగించుకోవడం సహజమే అయినప్పటికీ, మండల స్థాయిలో కనీసం ఒక్కరైనా బాధ్యత గల అధికారి ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. "మేడారం డ్యూటీలు ఉన్నాయి సరే.. మరి మా పనుల మాటేమిటి?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పలిమెల మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రజలకు అందుబాటులో సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి

## నేటి నుండి గోదావరి విశ్రాంతి భవనంలో ఫిర్యాదుల స్వీకరణ

## ఫోన్ ద్వారా కూడా అభ్యంతరాలు తెలపవచ్చు

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



రాబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నియమితులైన సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి నేటి శుక్రవారం నుండి ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. జెన్కో పరిధిలోని గోదావరి విశ్రాంతి భవనం వేదికగా ఆయన ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు పౌరుల నుండి ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరిస్తారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే, సదరు వ్యక్తులు నిర్ణీత సమయంలో నేరుగా కలవవచ్చని ఆయన తెలిపారు. ప్రత్యక్షంగా రాలేని వారు 9949992992 ఫోన్ నంబర్ ద్వారా తమ ఫిర్యాదులను తెలియజేయాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఫణీంద్ర రెడ్డి ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# పాఠశాలల్లో స్టెమ్ విద్యా ప్రమాణాల మెరుగుదలకు సమిష్టి కృషి అవసరం

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**




పాఠశాలల్లో స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరిం గ్, మ్యాథమెటిక్స్) విద్యా ప్రమా ణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమిష్టంగా కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో సీమెన్స్, ప్రథమ్ సంస్థల ఆధ్వర్యంలో సైన్స్, ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్లతో పాఠశాల విద్యలో స్టెమ్ నాణ్యమైన విద్య అభివృద్ధి చేయడానికి నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, భారతదేశ జాతీయ విద్యా విధానం, జాతీయ పాఠ్యక్రమ రూపకల్పనకు అనుగుణంగా రూపొందించిన ఆధునిక అభ్యాస వనరులను పాఠశాలల్లో వినియోగించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించవచ్చని తెలిపారు. సీమెన్స్ ఇండియా, సీమెన్స్ స్టిఫ్టుంగ్, ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా రూపొందించిన ఈ స్టెమ్ అభ్యాస వనరులను ఉపాధ్యాయులు తరగతుల్లో విస్తృతంగా ఉపయోగించాలని సూచించారు. పాఠశాల స్థాయిలోనే బలమైన విద్యా పునాదులు నిర్మించడం విద్యార్థులను భవిష్యత్తులో సాంకేతిక, పరిశోధనా, ఇంజినీరింగ్ రంగాల్లో రాణించేలా చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ దిశగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం తెలంగాణ రైజింగ్ విజన్‌కు అనుగుణంగా రాష్ట్రాన్ని జ్ఞాన సమాజంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని, వికసిత భారత్ లక్ష్య సాధనకు కూడా తోడ్పడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసనా ప్రమాణాల పెంపొందించేందుకు అందరూ కలిసి ముందుకు సాగాలని మళ్లీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, సీమెన్స్ ప్రాజెక్టు మేనేజర్ శివ కుమార్, ప్రథమ్ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్, ప్రాజెక్టు లీడ్ జగదీప్, సయాలి, చిన్మయి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సచిన్ తూటే, రుచిక తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డితో కలిసి నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.

**పోలింగ్ విధులకు ముందస్తు ఏర్పాట్లు...**

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి ర్యాండమైజేషన్ ప్రక్రియను పక్కడబందీగా నిర్వహించేందుకు ముందస్తు షెడ్యూల్ తయారు చేయాలని డీఈఓకు సూచించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ,



రిసెప్షన్ ప్రక్రియలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు.

**మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్**
**నివేదికలు ఫిర్యాదుల కేంద్రం..**

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) అమల్లోకి వచ్చిన నాటి నుంచి 24, 48, 72 గంటల నివేదికలను తప్పనిసరిగా అందజేయాలని ఎంసిసి నోడల్ అధికారికి సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు స్వీకరించేందుకు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 9030632608 ప్రత్యేక ఫిర్యాదుల కేంద్రానికి కాల్ చేయాలని తెలిపారు.

**గ్రామ పంచాయతీల మాదిరిగా**
**మున్సిపల్ ఎన్నికలు...**

ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన తరహాలోనే మున్సిపల్ ఎన్నికలను కూడా నిర్వహించాలని సూచించారు. ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో నోడల్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్, భద్రత, తరలింపులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్, వ్యయ పరిశీలకులు ఎన్ రమేష్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

## మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి పరిశీలించారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలను పక్షపాత రహితంగా, పారదర్శకంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉంచాలని, నామినేషన్ల దాఖలులో గందరగోళం తలెత్తకుండా కౌంటర్ల వద్ద తగిన సిబ్బందిని నియమించాలని, భద్రతా ఏర్పాట్లు మరింత పటిష్టంగా ఉండాలని ఆదేశించారు. అలాగే ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్వో డా. కుమారస్వామి, మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న తుండ్లలో ఘనంగా సమ్మక్క సారక్క జాతర (దుబ్బతీర్థం)

**మలహార్ రావు, జనవరి 29, ప్రభాతవార్త**

మండలంలోని చిన్న తుండ్ల గ్రామపంచాయతీ పరిధిలో సమ్మక్క సారక్క (దుబ్బతీర్థం) జాతర కన్నుల పండువగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ జాతరకు భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఏసీ ఎస్ మాజీ చైర్మన్ ఇప్పముండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహార్ రావు, చిన్న తుండ్ల గ్రామ సర్పంచ్ గడ్డం క్రాంతి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. స్థానిక పూజారులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు మొక్కుబడులు చెల్లించుకున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు కల్పించారు.



# వనం నుంచి జనంలోకి సమ్మక్క

**-గద్దెకు చేరుకున్న వనదేవత**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన అధికారులు, ప్రతినిధులు**
**-సమ్మక్క రాకతో ఒకేసారి పోటెత్తిన భక్త జనం**

నల్లబెల్లి, జనవరి 29, ప్రభాతవార్త



ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుతెచ్చుకున్న మేడారం సమ్మక్క-సారక్క జాతరలో భాగంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి శివారు చింతల చెరువు మద్దిమేడారం జాతరలో వనం



నుంచి డప్పు చప్పుళ్ల భక్తుల కోలాహలం మధ్య సమీప జెండాగట్టు నుంచి కుంకుమ బరణి రూపంలో వెదురుమొక్కతో మద్దిమేడారం గద్దెకు సమ్మక్క చేరుకుంది. దీంతో వనం నుండి జనంలోకి వనదేవత వచ్చిందంటూ భక్తులు ఒక్కసారిగా దర్శనం కోసం పోటెత్తారు. సుమారు 5గంటల ప్రాంతంలో పోలీసు ప్రహారా వాలంటీర్ల సహకారంతో సమ్మక్క గద్దెకు ప్రవేశించింది. జాతర పూజారులు దురిశెట్టి నాగరాజు, హరికృష్ణ, హర్షవర్ధన్, సమ్మక్కలు వనదేవతను సాంప్రదాయ బద్దంగా, గద్దెకు చేర్చారు. స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో ఏ. శ్రీనివాసరావు, గ్రామీణ సీఐ సాయిరమణ, అమ్మవారిని గదెనదకు చేర్చే సమయంలో అందుబాటులో ఉండి వీక్షించడంతో పాటు భక్తులను క్రమంలో ఉండేవిధంగా అవగాహన కల్పించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్, అక్కడక్కడ పోలీస్ ప్రహారా ఏర్పాటు చేశారు. రెవిన్యూ, పంచాయతీరాజ్, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలందించారు. మొత్తంగా సమ్మక్క తల్లి గద్దెకు చేరుకొనే ఘట్టంతో భక్తుల కోలాహలం మధ్య జాతర జనసముద్రంగా మారింది. ఈ కార్యక్రమంలో జాతర చైర్మన్ పబ్బు రాజేష్, సర్పంచ్ ఎరుకల లలిత రఘునాథ్, జాతర డైరెక్టర్లు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పరిసర గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.



-టేకుల మేడారం....

మద్దిమేడారం జాతరలో సమ్మక్క తల్లి సాయంత్రం ఐదు గంటలకు గద్దెకు చేరుకోగా మండలంలోని గోవిందాపూర్ శివారు టేకుల మేడారం జాతరలో సమ్మక్క తల్లి రాత్రి ఏడుగంటల సమయంలో ఆలస్యంగా సాంప్రదాయ బద్దంగా గద్దెకు చేరుకుంది. జాతర చైర్మన్ కొట్టెం రాజ్‌కుమార్, గోవిందాపూర్ సర్పంచ్ రజిత మోతిలాల్, జాతర కమిటీ సభ్యులు పూర్వపు సాంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహిస్తున్న కుటుంబాలు తదితరులు పాల్గొని జాతర శోభ అంగరంగ వైభవంగా జరిగేలా విద్యుత్ దీపాల మధ్య అమ్మవారు కొలువుదీరడంతో భక్తుల కోలాహలం ఒక్కసారిగా జనసంద్రంగా మారింది. వనం నుంచి జనంలోకి వచ్చిన సమ్మక్క సారలమ్మలను భక్తులు దర్శించుకొని తమ మొక్కులను సమర్పించుకున్నారు.మొత్తంగా మండలంలోని మద్దిమేడారం, టేకులమేడారం, భక్తుల సందడితో జనసంద్రంగా మారింది.

## రెండో రోజు కొనసాగిన నామినేషన్ల పర్వం



నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు నేటితో గడువు ముగుస్తుండటంతో గురువారం నామినేషన్ల పర్వం కొనసాగింది. నర్సంపేట మున్సిపాలిటీలో 30 వార్డులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా మొదటి రోజు వివిధ పార్టీల నుంచి 11 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అదేవిధంగా రెండో రోజు అయిన గురువారం కూడా ఆయా పార్టీల నుంచి అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. 26వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గాజుల విమల-రాము నామినేషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా 28వ వార్డు అభ్యర్థి పోల శిరీష-చరణ్, వేముల సంధ్య, 29వ వార్డులో వేముల సాంబయ్య నామినేషన్లు దాఖలు చేశారు. 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ సాంబయ్య, 10వ వార్డులో చింతల సాంబరెడ్డి, 30వ వార్డులో మాదాసి రవి తదితరులు నామినేషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా సిపిఎం పార్టీ నుంచి హన్మకొండ శ్రీధర్ 10వ వార్డులో నామినేషన్ వేశారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి కూడా అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు.


## రోడ్డు నిర్మాణంపై అధికారులకు ఫిర్యాదు చేసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

**రోడ్డు నిర్మాణం కోసం వినియోగదారుల సంఘం ఫిర్యాదు**
**-స్పందించిన అధికారులు**



నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త

పట్టణంలోని వల్లభ్‌నగర్ హనుమాన్ టెంపుల్ సమీపంలో జాతీయ రహదారి రోడ్డు పక్కనే పెద్ద గుంత ఏర్పడి నీళ్లు నిలవడంతో జాతరకు పోయే వాహనాలకు ఇబ్బంది ఏర్పడుతుంది. ఈ క్రమంలో వినియోగదారుల



సంఘం జిల్లా బాధ్యులు గిరగాని సుదర్శన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జాతీయ రహదారుల నిర్మాణ సంస్థకు ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో పాటు మున్సిపల్ అధికారులను వృదాగా పోతున్న మిషన్ భగీరథ నీటిని పునరుద్ధరించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో వెంటనే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు స్పందించి ఇసుక, సిమెంట్ కంకరతో యుద్ధ ప్రాతిపాదికన రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు. దీంతో ప్రస్తుతం మేడారంకు వెళ్లే వాహనాలకు ఇబ్బంది లేకుండా మారింది. సుదర్శన్‌తో పాటు బోయిని వెంకటస్వామి, వెంకటాచారి, బెజ్జంకి ప్రభాకర్ ఎర్రబోయిన రాజశేఖర్‌లు రోడ్డు నిర్మాణం చేపట్టిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నర్సంపేట మున్సిపాలిటీపై గులాబి జెండా ఎగురవేయాలి

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త



నర్సంపేట మున్సిపాలిటీ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, నర్సంపేట నియోజకవరనగ ఎన్నికల ఇంచార్జి నన్నపనేని నరేందర్‌లు అన్నారు. గురువారం మున్సిపాలిటీ ఎన్నికలపై సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ అవినీతి ,అరాచకా కాంగ్రెస్ పాలనకు మున్సిపాలిటీ ఎన్నికలతో ముగింపు పలకాలని, మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తు పైన ఓటువేసి కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు.నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ గెలిపించాలని,6 గ్యారంటీలు 420 హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు నిలదీయాలన్నారు. రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాటి నుండి ప్రతీకార రాజకీయాలు, అరాచకపు రాజకీయాలను కొనసాగిస్తున్నదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కొత్త హామీలతో మరోసారి పట్టణ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు వచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు.మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులు నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకొని కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.పార్టీ సూచనలు సలహాలతో,నాయకులను సమన్వయం చేసుకొని గెలుపు దిశగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎంపీపీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ నాయకులు ,జిల్లా నాయకులు , క్లస్టర్ బాధ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ పార్టీ బాధ్యులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ జాతరలో పూర్వవైభవం సమ్మక్కకు సాయుధ వందనం

భీమదేవరపల్లి : జనవరి 29 (ప్రభాతవార్త )

భీమదేవరపల్లి మండల కేంద్రమైన ముల్కనూర్ గ్రామంలో సుమారు 44 ఏళ్లుగా సాగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవాల్లో ఈ ఏడాది ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. గిరిజన సాంప్రదాయం ప్రకారం వనదేవత సమ్మక్క తల్లి గద్దెపైకి వచ్చే వేళ నిర్వహించే గన్ ఫైరింగ్(గాలిలోకి కాల్పులు జరపడం) కార్యక్రమం మళ్లీ పునఃప్రారంభమైంది. గత 20 ఏళ్లుగా కొన్ని కారణాల వల్ల ఈ ఆచారం నిలిచిపోగా, రాష్ట్ర రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాత సాంప్రదాయాన్ని గౌరవించాలని తీసుకున్న ప్రత్యేక చొరవతో ఈ ఏడాది అధికారులు పచ్చజెండా ఊపారు. గురు వారం రాత్రి సమ్మక్క తల్లి గద్దెపైకి కొలువుదీరే శుభతరుణాన, కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి పోలీసు బలగాల మధ్య గాలిలోకి ఐదు డ రౌండ్ల కాల్పులు జరిపి తల్లికి ఘనంగా స్వాగతం పలికారు. తుపాకీ శబ్దం మిన్నంటగానే భక్తులందరూ ఒక్కసారిగా భక్తిపారవశ్యంతో పులకించిపోయారు. 20 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత మళ్లీ ముల్కనూర్ గడ్డపై సాయుధ వందనం జరగడం పట్ల స్థానిక భక్తులు, జాతర నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పోలీస్ యంత్రాంగానికి ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో ముల్కనూర్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జక్కుల ఐలయ్య, డైరెక్టర్లు, జాలి ప్రమోద్ రెడ్డి, సీఐ పులి రమేష్ , ఎస్ఐలు రాజు ,దివ్య పోలీస్ బలగాలు, పాల్గొన్నారు.

# దేశ నలుమూలల నుంచితరలి వచ్చిన భక్తులు

**కిక్కిరిసిన గద్దెలు**

**జనసంద్రాన్ని తలపిస్తున్న వనదేవతల ప్రాంగణం**

**ఎత్తు బంగారం సమర్పిస్తూ మొక్కుల సమర్పణ**

**బుధవారం అర్ధరాత్రి గద్దె పైకి చేరుకున్న వనదేవతలు**

**పుష్కారాలను తలపిస్తున్న జంపన్న వాగు**

మేడారం,ప్రభాతవార్త జనవరి 29

ములుగు జిల్లాలోని మేడారం భక్తజన జాతరగా మారింది. లక్షలాదిగా తరలివచ్చినభక్తులతో వనదేవతల ప్రాంగణం జనసంద్రాన్ని తలపించింది.తెలంగాణ నుంచే కాకుండా మహారాష్ట్ర,ఏపీ, చత్తీస్గఢ్ రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి ఆదివాసి గిరిజనులు,భక్తులు మేడారానికి తరలివచ్చారు. దీంతోమేడారానికి వచ్చే దారులన్నీ వాహనాలతో రద్దీగా మారాయి. వెంట తెచ్చుకున్న కోళ్లను వనదేవతల గద్దెల సమీపంలో గాల్లోకి ఎగురవేస్తూ భక్తులు సందడి చేస్తున్నారు.కుటుంబాలను చల్లగా దీవించు తల్లీ అంటూ దేవతలను కొలుస్తున్నారు. ఎత్తు బంగారాలను సమర్పిస్తున్నారు. వచ్చే రెండు రోజులు భారీ సంఖ్యలో భక్తులు మేడారంకు తరలిరానున్నారు. మేడారం వెళ్లే దారి పొడవునా గిరిజన మహిళల నృత్యాలు,డొరల కొమ్ము



బూరల శబ్దాలు భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి. ఇక్కడి వాతావరణం భక్తులను భక్తి పారవశ్యంలోముంచెత్తుతోంది. విదేశాల నుంచి కూడామానవ శాస్త్ర పరిశోధకులు ఈ అరుదైన గిరిజన సంస్కృతిని అధ్యయనం చేయడానికివిచ్చేస్తున్నారు.ఇప్పటికే సారలమ్మ అమ్మవారు పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపైకి వచ్చారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని గత నెల రోజుల నుంచే భక్తులు మేడారానికి తరలివస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈసారి రూ. 251 కోట్లతో శాశ్వత అభివృద్ధి పనులను పూర్తి చేసింది. అడవి తల్లుల ఆశీస్సుల కోసం..లక్షలాది మంది భక్తుల రాకతో మేడారం అడవి పులకించిపోతోంది. ఆధునిక కాలంలోనూ ఆదివాసీ సంప్రదాయాలు ఎంత శక్తివంతంగా ఉంటాయో చాటిచెప్పే ఈజాతర, కేవలం ఒక పండుగ మాత్రమేకాదు.. అది కోట్లాది మంది నమ్మకం. మేడారంలో ఎక్కడ చూసినా బెల్లం (బంగారం)..కుప్పలే కనిపిస్తున్నాయి. భక్తులు తమ కోరికలు తీరినందుకు కృతజ్ఞతగా తల్లులకుఖిబంగారంఖి సమర్పించుకుంటున్నారు. గిరిజన ఆచారం ప్రకారం వనదేవతలకు మొక్కులు చెల్లిస్తున్నారు. కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నజంపన్న వాగు ఇప్పుడు భక్తుల స్నానాలతో జన సముద్రాన్ని తలపిస్తోంది. వాగులోస్నానం చేస్తే పాపాలు తొలగిపోతాయనిభక్తుల ప్రగాఢ విశ్వాసం. జంపన్న వాగు పుష్కరశోభను తలపిస్తున్నది. కాగా గద్దెల వద్ద తొక్కిసలాట జరగకుండా అత్యాధునిక సెన్సార్ల ద్వారా రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నారు. 50కి పైగా మొబైల్ మెడికల్ యూనిట్లు, ఎమర్జెన్సీ కోసంఎయిర్ అంబులెన్స్ సౌకర్యం సిద్ధంగా ఉన్నాయి. భక్తుల కోసం ప్రత్యేకంగా ఖిమేడారం యాప్ఖి అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా పార్కింగ్ ప్లేసులు, ట్రాఫిక్ అప్డేట్స్ తెలుసుకోవచ్చు. మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర స్వయంగా జాతర ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షి స్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 42,000 మంది ప్రభుత్వ సిబ్బందిని విధుల్లో ఉన్నారు. భక్తులు ప్రశాంతంగా వనదేవతలను దర్శించుకుంటున్నారు. ప్రభుత్వం చేసిన ఏర్పాట్ల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భక్తుల రద్దీతో విద్యుత్ వెలుగులతో , రాత్రి వేళ అద్భుతమైన దృశ్యంతో మేడారం మెరిసిపోతున్నది. చిన్న చిన్న వాగుల ఒడ్డున, చెట్లకింద వేలాది మంది భక్తులు వంటలు చేసుకుంటూ, చిన్న చిన్న దీపాల వెలుగులో ఆనందంతో కుటుంబ సభ్యులతో సేద తీరుతూ ఈ పర్యటనను మదిలో నిలుపుకుంటున్నారు.బందు మిత్రులతో కులమతాలకు అతీతంగా అందరూ ఒకే చోట కూర్చుని భోజనం చేయడం ఇక్కడి ప్రత్యేకత. చాలామంది భక్తులు తమ ఇళ్ల నుంచే బియ్యం,పప్పు తెచ్చుకుని, మేడారం చెట్ల కింద ఖివనభోజనాలుఖి చేస్తారు. ఇది ఒక గొప్ప పర్యాటక అనుభవాన్ని కూడా ఇస్తుంది. మేడారంఅంటే కేవలం మొక్కులు తీర్చుకోవడం మాత్రమే కాదు, అది తెలంగాణ గిరిజన అస్తిత్వానికి, ధైర్యానికి ప్రతీక. ఆధునిక ప్రపంచంలో మనిషికి, ప్రకృతికి ఉన్న విడదీయరాని బంధాన్ని ఈ జాతర గుర్తు చేస్తుంది.

## ములుగు వార్త

### ఘనంగా హరినామ సంకీర్తన

చొప్పదండి ప్రభాతవార్త,

కరీంనగర్ లోని శ్రీ వేంకటేశ్వరా బ్రహ్మోత్సవాల కమిటి ఆహ్వాన మేరకు చొప్పదండి పట్టణ హనుమాన్ సాయి భజనమండలి సేవా సమితి బృందం హరినామ సంకీర్తనలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం ఆహ్వాన కమిటి భజనమండలి ప్రధాన సభ్యులు పిట్టల రఘు,దండె లింగన్న, లావణ్య దూస రాము,లావణ్య దంపతులను సన్మానముతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో దండె కొంరయ్య, గాజుల రాజ్ కుమార్, మంచికట్ల మల్లేశం, సీపెల్లి రాజు,బత్తుల రవి, దూస లక్షి ్మనర్సయ్య, కొక్కుల వెంకన్న, మహిళా సేవా సమితి సభ్యులు.. దూస శారధ, బ్రహ్మణపెల్లి లత,దండె జమున, గుర్రం అరుణ, దండె రమా, కొక్కుల వాణి, సిరిపురం భారతి,వెంగళ భారతి, తదితరులు పాల్గొన్నారు

### ఆకట్టుకున్న ఆల్ ఫోర్స్ విద్యార్థుల సమ్మక్క జాతర ప్రదర్శన

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఆల్ ఫోర్స్ , ఎన్ ఎస్ వి పాఠశాలలో విద్యార్థులు గురువారం నిర్వహించిన సమ్మక్క సారలమ్మ జాతర ప్రదర్శన పలువురునీ ఆకట్టుకుంది, వన దేవతలకు ఇష్టమైన బంగారాన్ని జోకీగా తీసుకువచ్చి అందరికీ పంచిపెట్టి సమ్మక్క సారక్క జాతర విశిష్టతను వివరించి కళా ప్రదర్శన నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులు మేడారంలో జరుగుతున్న జాతరను తలపించే విధంగా సాంప్రదాయ దుస్తులు ధరించి సమ్మక్క సారక్క వేషధారణలో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ కొనియాడారు, ఇటువంటి ప్రదర్శనలు ద్వారా సాంస్కృతిక విలువలు సాంప్రదాయాలపై మరింత అవగాహన పెరుగుతుందని అన్నారు, కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నిన్నటి నుండి ఇప్పటివరకు 80 లక్షల మంది దర్శనం

**సమ్మక్క గద్దె సమయానికి కోటికి మించే అవకాశం**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త

మేడారం సమ్మక్క-సారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మేడారంలో మీడియాతో మాట్లాడిన మంత్రి మాట్లాడుతూ, ఈరోజు దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు.తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షి స్తోందని మంత్రి స్పష్టం చేశారు.మేడారం శాశ్వత అభివృద్ధికి 70 ఎకరాల విస్తరమేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్



హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు వివరించారు.బాసర-భద్రాచలం టెంపుల్ సర్క్యూట్దక్షి ణ భారత కుంభమేళాగా పేరొందిన మేడారం జాతర ప్రాధాన్యతను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు రూ.2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు.జంపన్న వాగు అభివృద్ధి ప్రణాళిజంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్ప-లక్నవరం-జంపన్న వాగు వరకు పైప్లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్డ్యామ్లు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.మేడారానికి మాస్టర్ ప్లాన్ సిద్ధంమేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి, ఎకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.దుష్ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తిసోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు రోజుల్లోనే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు.గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగం మరియు మీడియా మిత్రులకు సీతక్క అభినందనలు తెలిపారు.శనివారం వనప్రవేశంశనివారం సాయంత్రం 4 గంటలకు తల్లులు గద్దెల నుంచి తిరిగి వనప్రవేశం చేయనున్నారని, అప్పటివరకు భక్తులు ఓపికతో దర్శనాలు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.



# యువత చేతిలోనే దేశ భవిష్యత్తు

## యువత అలోచించి ఓటును వినియోగించు కోవాలి

### కాజీపేట ట్రాఫిక్ సిఐ పిట్టల వెంకన్న




వరంగల్ క్రైం జనవరి 29 ప్రభాతవార్త

ఓటు ద్వారా మంచి పాలకులను ఎన్నుకోని, దేశ భవిష్యత్తు నిర్ణయించేది యువ ఓటర్లేనని కాజీపేట ట్రాఫిక్ సిఐ పిట్టల వెంకన్న అన్నారు. గురువారం ఫాతిమా నగర్ సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాలలో మేరా యువభారత్ డిపార్ట్మెంట్ , యువజన వ్యవహారాల శాఖ , భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో యువ ఓటర్లకు ఓటు వినియోగం పై అవగాహన, ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సింగ్ కాలేజ్ సుపిరియర్ ఆఫీసర్ జ్యోతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సిఐ వెంకన్న మాట్లాడారు. యువ ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, సరైన అర్హత పత్రాలు లేకుండా, మద్యపానం సేవించి వాహనాన్ని నడపడం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడటం నేరమని, తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల ప్రమాదలకు గురై మరణించిన వారిలో యువతే ఎక్కువగా ఉన్నారని అన్నారు. అనంతరం కొత్త ఓటరుగా నమోదు చేసుకున్న ఐదుగురు యువ ఓటర్లను సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కళ్యాణి, లా గ్రాడ్యుయేట్ రణధీర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రజలు బిఆరెస్ పార్టీనే కోరుకుంటున్నారు

### కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఈసడించు కుంటున్నారు

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

వర్ధన్నపేట/వరంగల్ జనవరి 29 ప్రభాతవార్త



తెలంగాణ ప్రజలు తిరిగి బిఆరెస్ పార్టీనే కోరుకుంటున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ లు అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించి ప్రజలతో మమేకం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేటలోని 12 వార్డులకు 10 వార్డులు గెలుస్తున్నామని ఆ 2 వార్డులు కొంచం టైట్ ఉంది అయిన మన జెండానే ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. డివిజన్ కేంద్రంలో హాస్పటల్, పోలీస్ స్టేషన్ తదితర స్థలంలు నేనే కొని ఇచ్చాను 100 పడకల హాస్పటల్ ఇక్కడే నిర్మించేలా బి.ఆర్.ఎస్ తరఫున కొట్లాడలని పిలుపునిచ్చారు. కొనరెడ్డి చెరువు శిఖం కబ్జా చేసినోడు నేడు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని మండి పడ్డారు. కడియం శ్రీహరి నీచుడి వల్ల బి.ఆర్.ఎస్ ని వదిలి బీజేపీ లో చేరినప్పటికి మళ్ళీ కేసీఆర్, కేటీఆర్ పిలుపు మేరకు సొంత ఇంటికి రావడం సంతోషమని ఆరూరి తెలిపారు. వర్ధన్నపేట నూతన మున్సిపాలిటీ గా ఏర్పడగానే గత ప్రభుత్వంలో 200కోట్ల తో అభివృద్ధి చేసినం ఘనత బిఆరెస్ కే దక్కుతుందని అన్నారు. 100 పడకల హాస్పటల్ తీసుకొస్తే ఎన్నికల కోసం అంటూ ఇటు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2 సంవత్సరాలుగా తట్టెడు మట్టి కూడా పోయాలేదని అధికార కాంగ్రెస్ పార్టీని హెద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి లు నాగుర్ల వెంకన్న, మెట్టు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, పట్టణ అధ్యక్షుడు గోధుమల మధుసూదన్, వైస్ ఛైర్మన్ ఎలెందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు తుల్లా కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




## ట్రయల్‌కు రాని నేరస్తుడిని జైలుకు తరలింపు

### -టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి

మహబూబాబాద్ క్రైమ్, జనవరి29, ప్రభాతవార్త:

కోర్టులో ట్రయల్‌కు రాని నేరస్తుడిని పట్టుకొని జైలుకు తరలించినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం వారు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రం, జైపూర్ జిల్లా, బలిచందపుర గ్రామానికి చెందిన ఎన్‌డిపిఎస్ ఆక్ట్‌లో నేరస్థుడు నిషికాంత్ సమయానికి కోర్టులో ట్రయల్‌కు హాజరుకాకపోవడంతో కోర్టు నుండి వచ్చిన ఎన్‌బిడబ్ల్యూతో కానిస్టేబుల్స్ రమేష్‌చంద్ర, రుద్రయ్యలు నిందితున్ని పట్టుకొని రావడంతో అతన్ని కోర్టులో హాజరుపరిచి జైలుకు తరిలించడం జరిగిందన్నారు. ఎవరిమీద అయినా కేసులు ఉంటే ట్రయల్ ఉన్నప్పుడు కచ్చితంగా హాజరుకావాలని లేనియెడల జైలుకు తరలించడం జరుగుతుందని సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మహబూబాబాద్ టౌన్, జనవరి29, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు సాయిచరణ్, వెంకట్‌రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై అరుణ్‌లు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం హెల్మెట్ లేని వాహనాలపై 15కేసులు, సరైన పత్రాలు లేని పాఠశాలకు పిల్లలను తీసుకొచ్చే ఆటోలపై 14కేసులు నమోదు చేసి సీజ్ చేసినట్లు తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 1 నుండి 31వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలి

### కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

### నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య

### గాంధీ నగర్ ఎం జె పి లో విద్యార్థులకు

### పరీక్ష సామాగ్రి బహుకరణ

భూపాలపల్లి రూరల్, జనవరి 29, ప్రభాతవార్త



పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య అన్నారు. గురువారం సాయి చైతన్య జన్మదిన పురస్కరించుకొని కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీనగర్ ఎం జె పి ఆశ్రమ పాఠశాలలో 70 మంది పదవ తరగతి విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రి ప్యాడ్ లుపెన్నులు బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుందని ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో 10వ తరగతి ఒక మైలురాయని కష్టపడి ఇష్టంగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని కన్న తల్లిదండ్రులు ఎంతో ఆనందిస్తారని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సిపి సాయి చైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు పరీక్ష సామాగ్రి అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం సిఐ కరుణాకర్ రావు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్, కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఎం జె పి పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, ఆవుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటి చెట్ల పెంపకానికి కృషిచేస్తా

గార్ల, జనవరి29, ప్రభాతవార్త:



ప్రజలు, ప్రభుత్వ సహకారంతో మొక్కలు నాటి చెట్ల పెంపకానికి కృషిచేస్తానని గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హత్తిరాంనాయక్ అన్నారు. గురువారం గ్రామపంచాయతీ, రైల్వేస్టేషన్, బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. మొక్కల పెరుగుదలకు సిబ్బంది తోడ్పడాలని సూచించారు. భవిష్యత్తులో గార్ల పంచాయతీ మొత్తం మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమేష్, పంచాయతీ సిబ్బంది శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన తనయురాలు

గార్ల, జనవరి29, ప్రభాతవార్త:



తండ్రి అనారోగ్యంతో మరణించగా కుమార్తె తలకొరివి పెట్టిన విషాదకర సంఘటన గురువారం గార్ల మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన నందగిరి కృష్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా కృష్ణకు ముగ్గురు కుమార్తెలు ఉండగా రెండవ కుమార్తె మహాలక్ష్మి తలకొరివి పెట్టింది. ఈ విషాదకర సంఘటనతో బంధువులు, గ్రామస్థులు కంటతడి పెట్టారు.

## దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం




**హన్మకొండ బ్యూరో : జనవరి 29.(ప్రభాత వార్త )**

మేడారం సమ్మక్కసారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మేడారంలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ గురువారం వరకు దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షి స్తోందని మంత్రి స్పష్టం చేశారు.మేడారం శాశ్వత అభివృద్ధికి 70 ఎకరాల విస్తరమేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు వివరించారు. దుష్ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి

మంత్రి సీతక్కసోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు రోజుల్లోనే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్‌లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగానికి, మీడియా మిత్రులకుసీతక్క అభినందనలు తెలిపారు.

## మత్తు పదార్థాలకు బానిసలు కాకండి

**ధర్మసాగర్ జనవరి 29 (ప్రభాతవార్త ):**

మత్తు పదార్థాలకు బానిసలు కాకండి అని ధర్మ సార్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శ్రీనివాస్ అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ హనుమకొండ ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం 4వ రోజులో భాగంగా గురువారం ఉదయం ఎల్కుర్తి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 5,6 వార్డులలో ఉన్న రామన్నగూడెం లోనిస్కూలు ఆవరణలో చెత్తాచెదారం తీసివేసి పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రంగా చేశారు.గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న సైడ్ కాలువల్లో ఉన్నటువంటి తీసివేయబడిన చెత్తను ట్రాక్టర్ లో ఎత్తారు.మధ్యాహ్నం జరిగిన సమావేశంలో ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శ్రీనివాస్ విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాలంటరీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎక్కడైనా ఏ సమస్య వచ్చినా 100 డయల్ చేయాలని అది ఏ విధంగా పనిచేస్తుందో ప్రత్యక్షంగా చూపించారు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వెహికల్ నడప రాదని త్రిబుల్ రైడింగ్ చాలా ప్రమాదకరమని డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా జైలు పాలు



కావద్దని సైబర్ క్రైమ్ ద్వారా బ్యాంక్ అకౌంట్లో ఉన్నటువంటి డబ్బు మనకు తెలియకుండానే తప్పుడు నెంబర్ల ద్వారా తెలియని లింకులు ఓపెన్ చేయడం ద్వారా అకౌంట్ లో డబ్బులు కట్ అవుతాయని అన్నారు.వేలిముద్రలు ద్వారా పాత నేరస్తుల యొక్క వేలిముద్రలు ఏవిధంగా సెల్లులో ఉంటాయో కొంతమంది విద్యార్థుల ద్వారా వేలిముద్రలు తీసుకొని ప్రత్యక్షంగా చూపించారు.పోలీసువారి సేవలు అనేక రంగాల్లో విస్తరించి ఉన్నయని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాజేందర్ ప్రవీణ్ కుమార్ కానిస్టేబుల్ మహబూబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అన్న నా బిడ్డను కాస్త భద్రంగా చూడు'

**'కాజిపేట్ జనవరి29(ప్రభాతవార్త)**

పోలీసులు చట్ట పరిరక్షణతో పాటు, సమాజంలో తమ వంతు ప్రజలను ఆదుకుంటూ తరచుగా తమ మానవత్వాన్ని చాటుకుంటారు. నిరాశ్రయులకు సాయపడటం సమాజంలో నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచుకుంటారు. పోలీసులు కేవలం నేరస్తులను పట్టుకోవడమే కాకుండా, సమాజ సేవలో అత్యవసర సమయాలలో వారికి భద్రతగా ఉండి నిరూపించిన పోలీస్ హెడ్‌కానిస్టేబుల్,జి.జయరాజ్ తరచుగా ఈ దృశ్యం ఒక నిదర్శనం, కాజిపేట్ మండలం అమ్మవారిపేట చిన్న మేడారం సమ్మక్క జాతరలో హెడ్ కానిస్టేబుల్, జయరాజ్ మానవత్వాన్ని చాటుకున్నారు. సమ్మక్క దర్శనానికి వెళ్లే సమయంలో ఓ తల్లి తన బిడ్డను జయరాజ్ కి అప్పగిస్తూ ౕ పోలీస్ అన్నా, నా బిడ్డను కాస్త భద్రంగా చూడు"అని కోరింది. హెడ్ కానిస్టేబుల్,జయరాజ్ సమ్మక్క తల్లి దర్శనానికి వెళ్లి తిరిగి వచ్చేవరకు బిడ్డను లాలిస్తూ సురక్షి తంగా సంరక్షి ంచారు. దర్శనం అనంతరం తల్లికి బిడ్డను అప్పగించడంతో భక్తులు పోలీసన్న ప్రశంసించారు.



## ఇనుపరాతి గట్లు హన్మకొండకు ఆయువు పట్టు

**ధర్మసాగర్ జనవరి 29 (ప్రభాతవార్త ):**

ఇనుపరాతి గుట్టలు మానవాళి వికాసానికి తోబుట్టువులు అని రిటైర్డ్ జిల్లా అటవీ అధికారి పర్యావరణ కార్యకర్త కాజీపేట పురుషోత్తం అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మసాగర్ జాతీయ సేవా పథకం శీతాకాలం శిబిరం ముగింపు సమావేశం ఇనుప రాతి గుట్టలపై జరిగింది .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ నేతృత్వంలో అధ్యాపక బృందం యన్ యస్ యస్ వాలంటీర్లు ఇనుప రాతి గుట్టలపై 10 కిలోమీటర్ల ప్రకృతి వైజ్ఞానిక యాత్రను నిర్వహించారు.గుట్టపై జరిగిన సమావేశంలో పురుషోత్తం మాట్లాడుతూ గుట్టలలో మద్ది తునికి నార వేప రేల ఇల్లంద కంక నేరేడు చెట్లతో పాటు జింకలు అడవి పందులు నెమళ్లు పునుగు పిల్లుల వంటి అరుదైన జంతు జాతి కి నిలయంగా దేవునూరు అడవులు ఉన్నాయని అన్నారు.జాలువారే జలంతో ఇక్కడి పంట పొలాలు సమృద్ధిగా ఉన్నాయని ఈ అడవులు హన్మకొండ కు ఊపిరి తిత్తులు గా ఉన్నాయని అన్నారు.ఈ అడవులలో గాలి నాణ్యత సూచిక వంద లోపు ఉందని ఇది ఆరోగ్యకరమని తెలిపారు.ఢిల్లీలో 500 హైదరాబాద్ లో 300ఉందని హన్మకొండ లో కూడా 180 ఉందని ఇది మనకు ముంచుకొస్తున్న ప్రమాదం అని అన్నారు.ఇనుపరాతి గుట్టలలో ఉన్న ఇనుము మైకా ఖనిజాల కోసం కార్పొరేట్ కబ్జాకోరులు ప్రయత్నం చేస్తున్నారని దీనిని అడ్డుకోవాలన్నారు.మైనింగ్ ను ఆపాలని లేకపోతే వర్షపు నీరు ఇంకదని నేల



కోతకు గురయ్యే ప్రమాదం ఉందని ఏడారి అవుతుందని అన్నారు.ఆస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పౌరుని ప్రాథమిక విధి అని అన్నారు.వాలంటీర్లు ఈ విధి నిర్వహణలో అగ్రగాములుగా ఉండాలని కోరారు.అందరితో ప్రకృతి రక్షణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో యన్ యస్ అధికారి సిద్దోజు మంజుల యన్ సి సి అధికారి గణేష్ అధ్యాపకులు ప్రభాకర్ రవళి వేణు,వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రింట్ మీడియా ను మరచిన డిపి ఆర్ ఓ

**..హన్మకొండ బ్యూరో:జనవరి 29. (ప్రభాత వార్త**

)తెలంగాణ ప్రభుత్వం, స్థానిక మంత్రి దన సరి అనసూర్య (సీతక్క ) ప్రతిష్టత్మకంగా తీసుకొని సమ్మక్క సారలక్క మేడారం జాతర సక్సెస్ చేయాలని గత 15 రోజుల నుండి మేడారం లోనే ఉన్నారు. ప్రతి పనిని నిషితంగా పర్యవేక్షి ంచి పనులు చేసారు.దాదాపు జాతర సక్సెస్ చేసారు అనే వార్త ఉంది. అదే తరహాలో జాతర విశేషాలు ప్రాపంచానికి చాటలని ప్రత్రికలు జతరలో పనిచేసారు. కనీసం పత్రికలకు ఫోటో పిక్ లు ఏర్పాటు చేయడం లో డి పి ఆర్ ఓ విఫలం అయ్యారు.ప్రధాన గట్టాలు అమ్మ వార్ల గద్దెమీదికి వచ్చే సన్నీ వేషాలు మీడియాకు అందించ లేక పోయారు.పలు మార్లు వరంగల్ డీూలని విజ్ఞప్తి. మేడారం జాతర అద్భుత దృశ్యాలు, సమ్మక్క సారాలమ్మ గద్దెల దృశ్యాలు ప్రాపంచానికి చాటి చెప్పాలని, బాధ్యత ఉందని గుర్తు చేస్తున్నారు..




## ముగిసిన సీఎం కప్ 2025 మండల స్థాయి క్రీడా ఎంపికలు



**ధర్మసాగర్ జనవరి 29 (ప్రభాతవార్త )**


రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2025 కార్యక్రమంలో భాగంగా ధర్మసాగర్ మండల స్థాయి సీఎం కప్ క్రీడా ఎంపికలు 29వ తేదీ గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభమైనవి.ఈ కార్యక్రమానికి ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి విచ్చేసి మాట్లాడుతు గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి దీనికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.మండల స్థాయి ఎంపికల్లో అథ్లెటిక్స్ ఫుట్బాల్ కబడ్డీ కరాటే ఖో ఖో వాలీబాల్ యోగ వంటి విభిన్న క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక ఎంపిక చేశారు.ఎంపికైన క్రీడాకారులు తదుపరి దశగా నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రీడా ఎంపిక పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని మండల క్రీడా కమిటీ సభ్యులు తెలిపారు.ఈ క్రీడా ఎంపిక పోటీల ద్వారా రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా ఎదగడానికి అవకాశాలు లభిస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సాంబరాజు మండల క్రీడా కమిటీ చైర్మన్ అఫ్జల్ కన్వీనర్ డాక్టర్ బి రామ్ ధన్ డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ ధర్మసాగర్ మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ పి మైసయ్య ధర్మసాగర్ మండల సీఎం కప్ ఇంచార్జ్ ఆర్ రమేష్ ధర్మసాగర్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి మురళి ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్ మండలంలోని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు శైలేందర్ రమేష్ సురేష్ శ్రీనాథ్ మండలంలోని ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మై భారత్, మై ఓటు ర్యాలీలో పాల్గొన్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్



**కజిపేట్ జనవరి29(ప్రభాత వార్త**

)దేశంలోని ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న భారతదేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా జాతీయ ఓటర్ల నమోదు కార్యక్రమం మై భారత్, మై ఓటు నిర్వహించిన ర్యాలీలో ఫాతిమా నగర్ గాబ్రియల్ స్కూల్ నుండి మదర్ తెరిసా సెంటర్ వరకు కాజీపేటలోని సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాలకు చెందిన 150 మంది విద్యార్థులు, అధ్యాపకులు నిర్వహించిన ఓటర్ల అవగాహన కార్యక్రమానికి కాజిపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, పి.వెంకన్న హాజరయ్యారు.ఈ ర్యాలీ పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేశారు.



వనదేవతల సన్నిధిలో కేంద్ర మంత్రులు



నిలువెత్తు బంగారం సమర్పించుకుంటున్న కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న పొంగులేటి,సీతక్క



వనదేవతల సన్నిధిలో కేంద్ర మంత్రులు



## సమ్మక్క తల్లి





డిప్యూటీ సీఎం బట్టి స్వాగతం పలుకుతున్న మంత్రి సీతక్క.




అలరించిన ఆదివాసి సాంప్రదాయ నృత్యాలు



బంగారం సమర్పిస్తున్న డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని



వన దేవతల సన్నిధిలో భక్తుల కానుకలు



నిలువెత్తు బంగారం సమర్పిస్తున్న డిప్యూటీ సీఎం



అలరించిన ఆదివాసుల కొమ్ము నృత్యాలు



జనసంద్రమైన మేడారం



తుపాకితో గాల్లో కాల్పులు కలిసిన ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్

# సజావుగా నామినేషన్ల స్వీకరణ

- ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా





జనగామ టౌన్, జనవరి 29 ప్రభాతవార్త :
జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. గురువారం జనగామ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ రిజ్వాన్‌బాషా ఆకస్మికంగా తనిఖీ చేసి అభ్యర్థులు దాఖలుచేసిన నామినేషన్ పత్రాలను, సంబంధిత రిజిష్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్ల సమర్పించే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అలాగే నామినేషన్ పత్రాలకు జతచేయాల్సిన ధృవపత్రాలు సరిగా ఉన్నాయా లేదా తనిఖీ చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో జాగ్రత్తగా వ్యవహరించాలని అలాగే పలు సలహాలు, సూచనలు చేస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ మున్సిపల్ ఎన్నికలు జరుపుటకు ఈనెల 27వ తేదిన నోటిఫికేషన్ జారీ చేసిందని గుర్తుచేస్తూ జనగామ జిల్లాలో జనగామ మున్సిపాలిటీలో 30 వార్డులు, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీలో 18వార్డులు మొత్తం 48వార్డులకు నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. తదనుగుణంగా ఎన్నికలు నిర్వహించుటకు ఈనెల 28, 29, 30వ తేదీ సాయంత్రం 5గంటల లోపు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయుటకు చివరి తేది అని తెలిపారు. నామినేషన్ వేయాలనుకునే అభ్యర్థులు చివరి రోజున హడావుడితో ఇబ్బందులు పడకుండా ముందుగా నామినేషన్లు దాఖలు చేయుటకు వీలుకల్పించుకోవాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులకు ఎమైనా సమస్యలు, అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకునేందుకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామన్నారు. రోజువారీగా దాఖలు అయిన నామినేషన్ల వివరాలను టిపోల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుటకు రిటర్నింగ్ అధికారులను, నోడల్ అధికారులను, ఫ్లయింగ్ స్క్వాడ్, ఇతర బృందాలను ఇప్పటికే నిమించామని, సిబ్బందికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతీఒక్కరు తమఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



### జనగామ " మున్సిపోల్ "కు 95నామినేషన్ల దాఖలు

జనగామ టౌన్, జనవరి 29 ప్రభాతవార్త :
జనగామ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మొత్తం 30వార్డులకు గాను వివిధ పార్టీల అభ్యర్థులతోపాటు స్వతంత్ర్య అభ్యర్థులను కలుపుకుని గురువారం రోజున 95నామినేషన్లు దాఖలు అయినట్లు జనగామ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 28 బుధవారం నుంచి నామినేషన్ల పర్వం మొదలు కాగా, బుధవారం వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు 8నామినేషన్లు దాఖలు చేయగా, గురువారం రోజున 30వార్డులకు 84మంది అభ్యర్థులు 87నామినేషన్లు దాఖలు చేశారు. కాగా, పార్టీల వారీగా నామినేషన్ల దాఖలు వివరాలు ఇలా ఉన్నాయి.. బీఎస్‌పీ పార్టీనుంచి ఒక నామినేషన్ దాఖలు కాగా, బీజేపీ పార్టీనుంచి 11నామినేషన్లు దాఖలు చేయగా, సీపీఐ(ఎం) పార్టీ తరుపున మూడునామినేషన్లు, కాంగ్రెస్‌పార్టీ తరుపున 29నామినేషన్లు, బీఆర్ఎస్ పార్టీ తరుపున 32నామినేషన్లు దాఖలు కాగా, రికగ్నైజ్డ్ పార్టీస్ తరుపున నాలుగు నామినేషన్లు, స్వతంత్ర అభ్యర్థులు 15నామినేషన్లు దాఖలు చేశారు. బుధవారం 8నామినేషన్లు, గురువారం 87నామినేషన్లతో మొత్తం 95నామినేషన్లు దాఖలు అయినట్లు మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

# రంజాన్‌కు ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
పవిత్ర రంజాన్‌కు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జనగామ ఆర్డీవో గోపిరాం, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీమ్‌శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా అధ్యక్షతన వచ్చే నెల 18 తేదీ నుంచి ప్రారంభం కానున్న రంజాన్ మాసం నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్యారోగ్య, ఆర్‌బీ, విద్యుత్, పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 18తేదీ కల్లా అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈద్గాల వద్ద తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. తాగునీరు అవసరమైన చోట్ల అదనంగా నీటి ట్యాంకర్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మసీదుల వద్ద చెత్త దబ్బాలను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రాత్రి 11:30 గంటల వరకు దుకాణాలు నిర్వహించుకోవచ్చని వెల్లడించారు. అలాగే దుకాణాల వద్ద ఆహార భద్రత నియమనిబంధనలను తప్పకుండా అనుసరించాలని, వివిధ పదార్థాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, లేనిచో కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. మతపెద్దలు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డాక్టర్ బి.విక్రమ్ కుమార్, తహసీల్దార్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ



బచ్చన్నపేట, జనవరి 29 ప్రభాతవార్త :
బచ్చన్నపేట మండలంలోని లింగంపల్లి గ్రామచౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు దళిత సంఘాలు, గ్రామ పెద్దల సహకారంతో గురువారం భూమిపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాణ పితామహుడు డా.బీఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, నేటి యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడ్వటూరు టెంపుల్ డైరెక్టర్ మొద్దు భాస్కర్, లింగంపల్లి గ్రామ మాజీసర్పంచ్ బొడ్డు కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ పొన్నాల శ్రీశైలం, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ పెరుమాండ్ల కిష్టయ్య, అలింపూర్ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్, బచ్చన్నపేట కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు దత్తు నరేష్, ఎంఆర్‌పిఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్, జనగామ జిల్లా ఎంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి పాకాల కుమారస్వామి, బచ్చన్నపేట మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు అల్వాల విజయ్, అఖిల్ మాల, బొడ్డు బాబు, బొడ్డు సత్యనారాయణ, బొడ్డు నవీన్(రాజయ్య), బొడ్డు ప్రవీణ్, బొడ్డు మల్లేశం, బొడ్డు సదానందం, బొడ్డు ఆంజనేయులు, ఒగ్గు రాజు,మన్నె గణేష్, మొద్దు కిష్టయ్య, ముచ్చనపల్లి ఎల్లయ్య,బండి నర్సింహులు, మేడబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రాల కొనుగోలుపై 50శాతం సబ్సిడీ


- అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలి



జనగామ టౌన్, జనవరి 29 ప్రభాతవార్త :
వ్యవసాయ యాంత్రీకరణ పథకం లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష తెలిపారు.గురువారం జిల్లాలో గల వ్యవసాయశాఖ అధికారులు డీఆర్‌డీఏ, ఏపీఎం లతో జిల్లా కలెక్టర్ ఆన్లైన్ మీటింగ్ నిర్వహించారు.ఎస్ఎంఏఎం పథకంలో భాగంగా జనగామ జిల్లాకు 2025-26 సంవత్సరానికి గాను వానాకాలంలో 2.73 కోట్ల బడ్జెట్ కేటాయించారు. ఈ పథకంలో బ్యాటరీ పంపులు, తైవాన్ పంపులు, రోటవేటర్లు, విత్తనాలు నాటే మిషన్లు, కేజీవీల్స్, కలుపుతీసే యంత్రాలు, గడ్డికట్టె యంత్రాలు, పవర్ టిల్లర్ పరికరాలు మంజూరయ్యాయి. రైతులకు నచ్చిన పరికరాన్ని ఎన్నుకొని సంబంధిత కంపెనీలకు రాయితీపోను మిగతా డబ్బులు డీడీలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులు ఇచ్చిన యెడల లక్షలోపు ధర ఉన్న పరికరాలను మండల కమిటీ లక్ష కన్నా ఎక్కువ విలువగల పరికరాలను జిల్లా కమిటీ ద్వారా లబ్దిదారుల ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు.జిల్లాలో ఇప్పటికి పథకం అమలులో పెద్దగా పురోగతి లేనందున వ్యవసాయ అధికారులు మండలాల్లో ఉన్న ఇతరశాఖల అధికారుల సమన్వయంతో వెంటనే తగుచర్యలు చేపట్టి గ్రామాల్లో అవగాహన కల్పించి రైతులకు లబ్ది చేరేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించడం, తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పనులు పూర్తి చేసుకుని ఉత్పాదకతను పెంచితే, రైతులు ఆర్థిక అభివృద్ధి చెందుతారన్నారు. సన్న, చిన్నకారు, మహిళలకు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 50శాతం, సాధారణ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ వర్తిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ముఖ్యంగా చిన్న రైతులు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయంలో మంచి లాభాలను పొందవచ్చని అన్నారు.ఈ పథకం ద్వారా రైతులు వ్యవసాయ యాంత్రిక పరికరాలను కొనుగోలు చేసి ఆర్థికంగా లబ్ధిపొందాలని కలెక్టర్ తెలిపారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

రఘునాథపల్లి, జనవరి 29 ప్రభాతవార్త :



మేడారం కుంభమేళకు వెళ్లిన రఘునాథపల్లి మండలం జఫర్‌గూడెం గ్రామానికి చెందిన కారు ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు గిద్దబోయిన శంకర్ హార్ట్‌స్ట్రోక్‌తో మృతి చెందగా మరణ వార్త తెలుసుకొని కార్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కార్ ఓనర్స్ అసోసియేషన్ మండలఅధ్యక్షుడు పెంతల సందీప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రంజాన్, యూనియన్ సభ్యులు కూరపాటి సుధాకర్, దేవర రాజు తదితరులు పాల్గొన్నారు.

### జాతరలో మందు చిందు... గుప్పు మంటున్న

### ఆల్కహాల్... రోడ్ల పైననే మందు, అడిగేవారు లేరు...

హన్మకొండ బ్యూరో. జనవరి 29(ప్రభాత వార్త ) సమ్మక్క సారాలమ్మ జాతర మూడు పువ్వులు, ఆరు కాయలు గా మందు పొంగి పొరలుతుంది. దర్శనం కు వచ్చిన ప్రతి బక్తుడు ముక్క సుక్క లేనిది కనపడదం లేదు. ఏకంగా రోడ్లు పైన మందు బాటిల్ ఒక చేతితో నెత్తిమీద పెట్టుకొని మరో చేతిలో బీర్ బాటిల్ పెట్టుకొని తాగుతూ తూలుతు జాతర రోడ్ల పై చిందులు వేశారు. అది గమనిస్తున్న పోలీస్ ఏమి పట్టనట్లు ఉండడం గమనార్హం..

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ఉన్నతులుగా ఎదగాలి

**నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నతులుగా ఎదగాలని ప్రిన్సిపాల్ ప్రొ.మల్లం నవీన్ అన్నారు. గురువారం 2026-27 సంవత్సరానికి అడ్మిషన్ల కొరకు ముందస్తు ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా నర్సంపేట మరియు చుట్టుపక్కల ఉన్న జూనియర్ కళాశాలలలో కలియ తిరుగుతూ కళాశాలకు గల విశిష్ట విషయాలను తెలుపుతూ కళాశాల విశాలమైన 18 ఎకరాల విస్తీర్ణంలోఉండి సౌకర్యవంత మైన విశాల తరగతి గదులు, విభాగాల వారీగా సైన్స్ లాబ్స్, కంప్యూటర్ ల్యాబ్స్ ఉన్నాయని, విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి టాస్క్, కెరీర్ గైడెన్స్సెల్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్ ద్వారా వివిధ అంశాలలో శిక్షణ ఇస్తున్నాము. దేశంలో అతి ఉన్నత ఐఐటి బాంబే వారితో ఆన్లైన్ కోర్సులను నిర్వహిస్తున్నామని, గత సంవత్సరంలో జాబ్ మేళా నిర్వహించామని, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి అఫ్ తెలంగాణ ద్వారా ప్రైవేట్ కంపెనీలలో ప్లేస్మెంట్ డ్రైవ్ల ద్వారా ఉద్యోగం అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ ద్వారా డిగ్రీతో పాటే అదనపు కోర్సులను పూర్తి చేసే విధంగా అవకాశం కల్పిస్తున్నామని, కళాశాలలో కూడా విభాగాల వారీగా యోగ,ధ్యానం, సాఫ్ట్ స్కిల్స్, ట్యాలీ, కమ్యూనికేషన్స్ స్కిల్స్ వంటి సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నామని వివరించారు. 2026-27 సంవత్సరపు అడ్మిషన్ల కోసం మా కళాశాలలో చేరి, భవిష్యత్తులో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొని తమ అమూల్యమైన సందేశాన్ని తెలియజేశారు.



# సమాచార కమ్యూనికేషన్ పెంచడానికి సాంకేతిక విద్య

**-డీఈఓ రంగయ్య నాయుడు**

**నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త**

సమాచార కమ్యూనికేషన్ పెంచడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సాంకేతిక విద్యను ప్రవేశపెట్టడం జరిగిందని ఉపాధ్యాయులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీఈఓ బి.రంగయ్య నాయుడు పిలుపునిచ్చారు. నర్సంపేట మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలో పీఎం శ్రీ పాఠశాలల కింద ఎంపికైన 14 ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఐసిటి విభాగంలో రెండు రోజులలో శిక్షణ కార్యక్రమాన్ని గురువారం డీఈఓ రంగయ్య నాయుడు ప్రారంభించారు. డీఈఓ మాట్లాడుతూ సామాజిక భద్రత వ్యవస్థలో సమాచారం కమ్యూనికేషన్ సాంకేతిక నిపుణుల సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి ఇంఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీని ( ఐ సి టి ) పాఠశాలలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకం కింద పాఠశాలలో విద్యార్థుల సాంకేతిక వృత్తి నైపుణ్యం పెంపొందించడానికి ప్రత్యేక నిధులను కేటాయించి కేటాయించడం జరుగుతుందన్నారు. ఆ నిధుల ద్వారా కొనుగోలు చేసినటువంటి కమ్యూనికేషన్ సమాచారం అభివృద్ధి సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉంటాయని వాటిని వినియోగించుకొని సాంకేతికంగా ముందుకు పోవాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు పూర్తి అవగాహన కలిగి సమాచార పరంగా విద్యార్థులు నైపుణ్యతను సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ శిక్షణ శిబిరంలో ఏఎమ్ఓ సృజన్ తేజ్,ఎంఈఓ లు కొర్ర, సారయ్య, సరళ, చెన్నారావుపేట ఉన్నత పాఠశాల హెచ్ఎం,పాపమ్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి

**-సమ్మక్క-సారలక్కలకు పట్టువస్త్రాల సమర్పణ**

**-ఎమ్మెల్యే దొంతికి స్వాగతం పలికిన జాతర కమిటీ**

**నల్లబెల్లి, జనవరి 29, ప్రభాతవార్త**

మండలంలోని నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం జాతరను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం సందర్శించారు. ముందుగా ఎమ్మెల్యే దొంతికి జాతర కమిటీ చైర్మన్ పబ్బు రాజేష్, కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాంప్రదాయ బద్ధంగా వనదేవతలకు ఎమ్మెల్యే దొంతి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతీయ జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మలను పాడి, పంటల సమృద్ధిగా ఉండేవిధంగా పశువు, శిశువు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వన దేవతలను కోరినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం జాతరలోని సౌకర్యాలను భక్తులను అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా ఎమ్మెల్యే



దొంతి జాతర ప్రాంగణానికి ప్రవేశించడంతో భక్తులు, ఒకేసారి దర్శనం కోసం పోటెత్తారు. భక్తులందరికి ఎమ్మెల్యే దొంతి అభివాదం తెలియజేశారు. అనంతరం జాతర కమిటీ, పూజారులు ఎమ్మెల్యే దొంతికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో శ్రీనివాసరావు, గ్రామీణ సీఐ సాయిరమణ, దుగ్గొండి, నల్లబెల్లి, దుగ్గొండి ఎస్ఐలు, సిబ్బంది, జాతర చైర్మన్ పబ్బు రాజేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత రఘున, జాతర పూజారులు దురిశెట్టి నాగరాజు, హరికృష్ణ,



హర్షవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

-టేకుల మేడారాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పెద్ది....

మద్దిమేడారంతో పాటు టేకుల మేడారం సమ్మక్క సారలమ్మలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం సందర్శించి వనదేవతలకు సాంప్రదాయ బద్ధంగా మొక్కులను సమర్పించారు. వీరి వెంట అధికారులు, ప్రజాప్రతినిధులు, జాతర చైర్మన్, కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు

**జనగామ టౌన్, జనవరి 29 ప్రభాతవార్త :**

మేడారం మహాజాతర సందర్భంగా ఈ నెల 30వ తేదీ (శుక్రవారం) జనగామ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యా సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సెలవుకు బదులుగా ఫిబ్రవరి 14వ తేదీ (రెండవ శనివారం) ను పనిదినంగా పరిగణించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు ఈ విషయాన్ని గమనించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# నర్సంపేట వార్త

## వందశాతం ఉత్తీర్ణత కోసం కృషి చేయాలి:డీఈవో



**నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్యనాయుడు గురువారం సందర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగ నాయుడు, అకడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతిలో 100 శాతం ఫలితాలను సాధించేలా కృషి చేయాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాల స్ట్రెంత్ పెరిగేలాగా కృషి చేయాలని సూచించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నల్లబెల్లి, జనవరి 29, ప్రభాతవార్త**

మండలంలోని దస్తగిరిపల్లె గ్రామానికి చెందిన ఆవునూరి కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించడంతోపాటు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పెద్ది రూ. 5000/ ఆర్థిక సహాయాన్ని అందించగా స్థానిక సర్పంచ్ పులి రమేష్ గౌడ్ రూ.3000/ ఎండి అంకుష్ రూ.1000/ తోపాటు గ్రామ ఆర్ఎస్ పార్టీ తరఫున రూ.10,000/ మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, సర్పంచ్ పులి రమేష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషబోయిన రాజు, మాజీ సర్పంచ్ పెండ్యాల శ్రీలత సుధాకర్, వార్డు సభ్యులు పెండ్యాల కార్తీక్, స్థానిక నాయకులు రవి, రాజు, రజనీకాంత్, శ్రీధర్, సాంబయ్య, కుమార్, మహేందర్, శ్రీను, బిక్షపతి, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ డైరీ ఆవిష్కరించిన పుల్లూరి



**నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త**

రాజీవ్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ బాల్నె భారత్ అధ్యక్షతన డా.పుల్లూరి శ్రీనివాస్గౌడ్ డైరిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు వారు మాట్లాడుతూ ప్రతి రోజు వాకింగ్ చేయడం వలన ఆరోగ్య సమస్యలు రావని, బహిరంగ ప్రదేశాలలో నడవడం వలన శరీరంలో విటమిన్ డిస్థాయి పెరుగుతుందని, నూతన సంవత్సరంలో డైరీ ఆవిష్కరణ కార్యక్రమము చేపట్టి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న రాజీవ్ వాకర్స్ అసోసియేషన్ పెద్దలకు, సభ్యులకు అభినందనలు తెలియజేసారు.ఈ యొక్క కార్యక్రమంలో రాజీవ్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ రామచంద్ర రావు, ట్రెజరర్ శ్రీనివాసులు, కాలనీ డెవలప్మెంట్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, సెక్రటరీ నారాయణ, పుల్లూరు సుధాకర్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ వేముల సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వనం నుండి జనంలోకి వచ్చిన సమ్మక్క సారలమ్మలు

**తల్లుల రాకతో పులకరించిన భక్తులు**

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జోరు అందుకున్న పూరీడు గుట్ట మినీ మేడారం జాతర**



**చిట్యాల, జనవరి 29 ప్రభాతవార్త:**

మండలంలోని వెంచరామి, కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వాగు వద్ద జరుగుతున్న పూరీడు గుట్ట మినీ మేడారం జాతర గురువారం జోరు అందుకుంది. సమ్మక్క సారలమ్మలు వనం విడిచి జనంలోకి చేరారు. భక్తుల మొక్కులను అందుకునేందుకు అమ్మవారలు ప్రత్యేక పూజల అనంతరం జాతర గద్దెలకు చేరారు. బుధవారం రాత్రి 9:30 గంటలకు సారలమ్మ గద్దెలకు చేరి దర్శనమిచ్చారు. గురువారం సమ్మక్క మధ్యాహ్నం ప్రత్యేక పూజల అనంతరం గద్దెలకు చేరి కొలువుదీరారు. పూరీడు గుట్ట మినీ మేడారం జాతర కు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో విరాజిల్లాలని ఆకాంక్షి ంచారు. అమ్మవార్ల చేరికతో భక్తజనం పులకరించిపోయారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ మొక్కులు సమర్పించుకొని, కానుకలు వేశారు. ప్రతి రెండేళ్లకోసారి జరిగే పూరేడు గుట్ట మినీ మేడారం జాతరకు పెద్దపల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కరీంనగర్ జిల్లా ల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి తమ మొక్కులు సమర్పించుకోవడం జరుగుతూ ఉంటుంది. ఈ ఏడాది సుమారు లక్షకు పైగా భక్తులు జాతరకు చేరుకొని అమ్మవార్లను దర్శించుకుంటున్నట్లు జాతర కమిటీ చైర్మన్ నాయని స్వామి, కమిటీ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యే వెంట తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, గిద్ద ముత్తారం సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, మాజీ సర్పంచ్ పోలవేన పోషాలు, ఉప సర్పంచ్ నాయకులు, కార్యకర్తలు , భక్తులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్**

**జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చుదాం**

**జాతరలో బేటీ బచావో బేటీ పడావో నినాదం**

**చిట్యాల, జనవరి 29 ప్రభాతవార్త:**



బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎస్సై శ్రావణ్ కుమార్ లు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారిని మల్లేశ్వరి సూచనల మేరకు మండలంలోని వెంచరామి పూరేడు గుట్ట



సమ్మక్క సారలమ్మ మినీ జాతరలో బాల్య వివాహాల నిర్మూలన పై మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో స్టాల్స్ నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎస్సై శ్రావణ్ కుమార్, మహిళా సాధికారత కేంద్రం ఇన్చార్జి మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మాట్లాడుతూ బాల్యవివాహాలు సమాజాభివృద్ధికి అవరోధంగా మారాయని అన్నారు. బాల్యవివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం జెండర్ స్పెషలిస్ట్ అనూష మాట్లాడుతూ బాలికల రక్షణ, విద్యా ప్రాముఖ్యత, మహిళా సాధికారత అంశాలపై విద్యార్థులకు, భక్తులకు అవగాహన కల్పించారు. బీటీ బచావో.. భేటీ పడావో అనే నినాదంతో జాతరలో వినూత్నంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సుమారు 5వేల మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారత సిబ్బంది మమత, సురేష్, పోలీస్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, భక్తులు పాల్గొన్నారు.

## ఏపీఎంగా రామకృష్ణ ప్రసాద్

**చిట్యాల, జనవరి 29 ప్రభాతవార్త:**

ఇందిరా క్రాంతి పథం చిట్యాల ఏపీఎంగా రామకృష్ణ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం ఏపీఎం గా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా చెందిన రామకృష్ణ ప్రసాద్ ను జిల్లా అధికారులు ప్రత్యేక చొరవతో ఇక్కడికి బదిలీ చేసినట్లు తెలిసింది

## రెండో రోజు 20 నామినేషన్లు

**భూపాలపల్లి, జనవరి 29, ప్రభాతవార్త**

భూపాలపల్లి పురపాలక సంఘం ఎన్నికల సందర్భంగా గురువారం పలు వార్డులలో 20 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి నుండి ఆరుగురు, కాంగ్రెస్ నుండి ఒక్కరు, బిఆర్ఎస్ నుండి తొమ్మిది మంది, సిపిఐ నుండి ఒక్కరు, ఇండిపెండెంట్ గా ఇద్దరు గురువారం మున్సిపల్ కార్యాలయంలోని ఎన్నికల అధికార్లకు తమ నామినేషన్లను అందజేయడం జరిగింది. కాగా ఈనెల 28న నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి ఇప్పటివరకు రెండు రోజులలో 24 నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజు శుక్రవారం కాగా ఎక్కువ సంఖ్యలో నామినేషన్ వేసే అవకాశాలు ఉన్నాయి.

## కోటగుళ్లలో నిజామాబాద్ సిపి సాయి చైతన్య పూజలు

**భూపాలపల్లి రూరల్, జనవరి 29, ప్రభాతవార్త**



ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ గురువారం స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. సిపి జన్మదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సిపి జన్మదిన సందర్భంగా శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. సిపి సాయి చైతన్య జన్మదిన సందర్భంగా గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, గణపురం సిఐ కరుణాకర్ రావు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ ఎస్ఐ రేఖ అశోక్ గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ లు శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





**జయశంకర్ వార్త**

**భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు**

## శాంతియుత వాతావరణంలో ఎన్నికల్లో పాల్గొనాలి

**భూపాలపల్లి, జనవరి 29, ప్రభాతవార్త**



మున్సిపల్ ఎన్నికలలో శాంతియుత వాతావరణంలో అందరూ పాల్గొనాలని భూపాలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి నరేష్ కుమార్ కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలు - 2026 సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా, చట్టం !! శాంతి భద్రతల పరిరక్షణ కొరకు 144 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, భారతీయ నాగరిక సురక్షా సంహిత సెక్షన్ అమలులోకి తీసుకురాబడినది. ఈ ఆదేశాలు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు భూపాలపల్లి మున్సిపల్ పరిధి మొత్తం అమలులో ఉంటాయి.

**సెక్షన్ 163 క్రింద నిషేధాలు:** ఐదుగురికి పైగా వ్యక్తులు గుంపులుగా చేరడం నిషేధం. అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించడం నిషేధం.!! మైకులు, లౌడ్ స్పీకర్లు, డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగించుటకు పోలీస్ అనుమతి తప్పనిసరి.!!ఆయుధాలు, కర్రలు, కత్తులు, రాడ్లు వంటి ప్రాణాంతక వస్తువులు వెంట తీసుకువెళ్లడం నిషేధం.!! ప్రజల్లో భయాందోళనలు కలిగించే విధంగా రెచ్చగొట్టే ప్రసంగాలు, నినాదాలు, పోస్టర్లు, సోషల్ మీడియా ప్రచారాలు చేయరాదు.!! ఎన్నికల వాతావరణాన్ని భంగం కలిగించే విధంగా ఎలాంటి చర్యలు చేపట్టరాదు.


**ఉల్లంఘనపై చర్యలు:** ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. అవసరమైతే కేసులు నమోదు చేసి అరెస్టులు చేయబడును.

**ప్రజలకు విజ్ఞప్తి:** భూపాలపల్లి పట్టణ ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు వారి అనుచరులు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేయబడుతుంది. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి.

## బి.బి. చారి సంతాప కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

**భూపాలపల్లి, జనవరి 29, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బేతోజు భరత్ కుమార్ చారి (బి.బి. చారి) గారు ఇటీవల పరమపదించగా, సుభాష్ కాలనీలోని వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి, భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.బి. చారి గారు క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన నాయకుడిగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పార్టీ బలోపేతానికి సలహాలు, సూచనలు అందిస్తూ గ్రౌండ్ లెవెల్‌లో అహర్నిశలు శ్రమించిన నాయకుడు చారి అని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం పార్టీకి తీరని లోటు అని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అనంతరం చారి గారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# డాక్టర్ వీరన్ననాయక్ దంతవైద్యశాల ప్రారంభం

## -ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే మురళీనాయక్ ఆసుపత్రి ఎదురుగా, మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన గురువారం ప్రముఖ దంత వైద్యులు వీరన్ననాయక్ ఏర్పాటు చేసిన డాక్టర్ వీరన్ననాయక్ దంతవైద్యశాలను ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, డాక్టర్ నెహ్రూనాయక్‌తో



కలసి ప్రారంభించారు. గతంలో డాక్టర్ ప్రమోద్ రెడ్డి ఆసుపత్రి ప్రక్కన ఉన్న డాక్టర్ వీరన్ననాయక్ దంత వైద్యశాలను ఇక్కడకు మార్చగా వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి డాక్టర్ వీరన్ననాయక్‌ను కూర్చిలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 20 సంవత్సరాలకు పైగా వైద్య సేవలందిస్తున్న డాక్టర్ వీరన్ననాయక్ అపార అనుభవం ఉన్న వైద్యుడని పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని అతి తక్కువ ధరలకే కార్పోరేట్ స్థాయిలో సేవలందిస్తున్నాడని కొనియాడారు. మున్ముందు ఇలాంటి మరిన్ని సేవలు మహబూబాబాద్ జిల్లా ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వీరన్ననాయక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. దంత వైద్యులు వీరన్ననాయక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి మహబూబాబాద్ పట్టణంలో డాక్టర్ వీరన్ననాయక్ దంతవైద్యశాలను కొనసాగిస్తూ అనేక మందికి మోర్రి తదితర సమస్యలతో బాధపడుతున్న వారికి చికిత్స అందించడం జరిగిందన్నారు. అత్యాధునిక పరికరాలతో తక్కువ ధరలకే కార్పోరేట్‌స్థాయిలో చికిత్స అందించబడుతుందని తెలిపారు. బీద వారికి ప్రతి శుక్రవారం ఉచితంగా ఓపి చూడడం జరుగుతుందన్నారు. ఈ ఆసుపత్రిలో కాస్మోటిక్ చికిత్స అందించబడుతుందని తెలిపారు. అదేవిధంగా 60సంవత్సరాలు పైబడిన వారు వయసు ధృవీకరణ పత్రం తీసుకొస్తే ఉచితంగా ఓపి చూడబడుతుందని తెలిపారు. చిగుళ్ల నుండి రక్తం రావడం, చిగుళ్ల వాపు రావటం వాటికి చికత్స, పళ్ల ఊగుటకు తీయకుండానే నయం చేయడం, పళ్లపై ఉన్న మచ్చలను అల్ట్రాసోనిక్ స్కేలింగ్, బ్లీచింగ్ ద్వారా తొలగించడం, పుచ్చిపోయిన పళ్లకు సిమెంట్ వేయడం, రూట్ కెనాల్ చికత్స చేయడం, పళ్లు పోయిన వారికి ఫిక్స్‌డ, తీసిపెట్టె పళ్లు అమర్చడం, ఎత్తు, వంకర పళ్లు, సందు పళ్లను ఆర్థోడాంటిక్ ట్రీట్‌మెంట్ ద్వారా సరిచేయడం, గ్యారంటీ పద్ధతిలో పళ్లు పెట్టడం, యాక్సిడెంట్‌లో దవడ ఎముకలు విరిగిన వారికి ఆపరేషన్ చేయడం తదితర సౌకర్యాలు దంత వైద్యశాలలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీష్, డాక్టర్ అర్జున్‌రెడ్డి, డాక్టర్ దేవిరెడ్డి, డాక్టర్ వీరన్న, డాక్టర్ బొడ్ల మధుసూదన్‌రావు, డాక్టర్ రాజకుమార్, డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, కురవి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రంగౌడ్, డోర్నకల్ పార్టీ కోఆర్డినేటర్ బండి శ్రీను, ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ గార్లపాటి వెంకట్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రజనీకాంత్, విజయ్, శరత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## మండల అధికారులకు యూరియా ఆప్‌పై అవగాహన

**బయ్యారం,జనవరి29,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నూతన యూరియా ఆప్ వినియోగం, అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, ఎంపీడీవో దీపిక, వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజు ఆప్ వినియోగం ద్వారా లభించే ప్రయోజనాల గురించి వివరించారు. క్షేత్రస్థాయి అధికారులు వెంటనే సర్పంచ్‌లకు సమాచారం అందించి ఆప్ వివరాలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ యువత రైతులకు ఆప్ వినియోగంపై శిక్షణ అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం రైతులకు ఎంతో ఉపయోగకరమని పెర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా నూతన యూరియా ఆప్ వినియోగంపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించారు.

## చంద్రయ్యను పరామర్శించిన బయ్యారం సర్పంచ్

**బయ్యారం,జనవరి29,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలోని జగ్గుతండా గ్రామ పంచాయతీకి చెందిన బీజేపీ ఓబిసి మండల అధ్యక్షుడు కురియాల చంద్రయ్యకు గత బుధవారం చాతినొప్పి రావడంతో అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ఖమ్మం సంకల్ప ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన చంద్రయ్యను బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ దంపతులు జగ్గుతండా గ్రామంలోని ఆయన నివాసంలో పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, నిర్లక్ష్యం చెయొద్దని సూచించారు.

## ఉచిత కుట్టుమిషన్ అందజేసిన రోటరీక్లబ్

**మహబూబాబాద్ టౌన్,జనవరి29,ప్రభాతవార్త:**



గీతా భారతి ఉచిత కుట్టుమిషన్ నిర్వహకులకు మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్‌ను గురువారం స్థానిక శ్రీరాం నగర్ బిసి కాలనీలో క్లబ్ అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్‌కుమార్ చేతుల మీదుగా అంజేశారు. ఈ సందర్భంగా సీనియర్ రొటేరియన్లు వద్దుల సురేందర్‌రెడ్డి, బిక్కి వెంకటేశ్వర్లతో కలసి మాట్లాడుతూ సమాజంలో అసమానతలు రూపుమాపేందుకు రోటరీక్లబ్ నిరంతర సేవలు కొనసాగిస్తుందన్నారు. నిరుపేద విద్యార్థులు, మహిళలు, వృద్దులు, దివ్యాంగుల అభ్యున్నతే ధ్యేయంగా రోటరీక్లబ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గీతాభారతి ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రానికి కుట్టుమిషన్‌ను అందజేసినట్లు తెలిపారు. సమాజంలో పేద, మధ్యతరగతి మహిళలు ఆర్థిక స్వాలంభనతో గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు రోటరీక్లబ్ నిత్యం ప్రయత్నిస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ ట్రెజరర్ రొటేరియా శంతన్ రామరాజు, బోయినిపల్లి సతీష్‌రావు, వనమాల సురేష్‌తో పాటు కుట్టుమిషన్ శిక్షకురాలు కోరెబోయిన జ్యోతి, గోదాదేవి, నిరోషా, స్పందన, నవిత, దీక్షత, సులోచన, జ్యోతి, గౌతమి, ఆసియా, మమత, శ్రీలత, రాణి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట పంచాయతీలో మంచినీటి సమస్యకు చెక్

**బయ్యారం,జనవరి29,ప్రభాతవార్త:**



కొత్తపేట గ్రామపంచాయతీలోని 3వ వార్డులో బోరు రిపేర్ చేయించి నూతన మోటారు బిగించి గురువారం సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ బోర్‌వెల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బీసీ కాలనీలో నీటి ఎద్దడిని ముందే గ్రహించి గత ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు బోర్‌వెల్‌ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేయడమే తన లక్ష్యం అన్నారు. బీసీ కాలనీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బొమ్మకంటి రాంబాబు, దేశం రాంబాబు, రామకృష్ణ, చల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహారావు పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

**గార్ల,జనవరి29,ప్రభాతవార్త:**



తాళ్లూరి నర్సింహారావు పోరాట స్ఫూర్తి నేటి తరం యువతకు ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బుద్దారం క్రాస్‌రోడ్ వద్ద నర్సింహరావు స్తూపం వద్ద 13వ వర్ధంతిని గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య స్తూపం వద్ద సీనియర్ నాయకులు దాసరి వీరయ్య, అమరజీవి వాంకుడోతు బాణీయ స్తూపం వద్ద అయోధ్యలు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. నర్సయ్య చిత్రపటానికి అంబటి వీరస్వామి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి సభలో వెంకటేశ్వర్లు, గోవింద్, నాగమణి, ఎల్లయ్య, మౌనిక, రామకృష్ణ, మౌలానా, వీరభద్రం, నంద్య, శంకర్, లక్ష్మణ్, శంకర్, శ్రీను, లల్లూ, అశోక్, పూర్ణ, మల్లయ్య, ప్రవీణ్, సర్వర్, పద్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి గొర్రెల కాపరి మృతి

**చిన్నగూడూరు,జనవరి29,ప్రభాతవార్త:**



మండలంలోని గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన వల్లపు మహేష్(38) గొర్రెల కాపరి గురువారం రోజు మాదిరిగానే గొర్రెలను మేపడానికి వెళ్లిన క్రమంలో ప్రమాదవశాత్తు తుమ్మిడి చెరువులో పడి మృతిచెందాడు. బార్య కళ్యాణి పిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రెండవ రోజు 103నామినేషన్‌లు దాఖలు

**మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి29,ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్‌లో భాగంగా రెండవ రోజు గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటికి ఆయా పార్టీల నుండి 103నామినేషన్‌లు దాఖలైయ్యాయి. మొదటి రోజు 10నామినేషన్‌లు దాఖలు కాగా మొత్తంగా మహబూబాబాద్ మున్సిపాలిటికి ఇప్పటి వరకు 113నామినేషన్‌లు దాఖలు అయ్యాయి. కాగా నేడు చివరి రోజు నామినేషన్‌ల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉండనుంది.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాదా వితరణ

తొర్రూరు జనవరి 29 ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్యం రామ నరసయ్య అధ్యక్షతగురువారం తొర్రూరు బస్ డిపో లో సమ్మక్క



సారక్క మేడారం జాతర సందర్భంగా వివిధ ప్రదేశాల నుండి వచ్చిన బస్సు కండక్టర్లకు మరియు డ్రైవర్లకు, బస్ డిపో స్టాఫ్ కి, మొత్తం 250 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.తొర్రూరు బస్ డిపో సిబ్బందికి జ్యూట్ బ్యాగులను అందజేశారు.ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ దామెర సరేష్, క్లబ్ సెక్రెటరీ ముదుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ ,డిపో మేనేజర్ పద్మావతి, ఎస్ టి ఐ రజిత , ఎం ఎఫ్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

### విజేతలకు బహుమతులు పంపిణీ

దమ్మపేట, జనవరి 29 ప్రభాతవార్త:

దమ్మపేట మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి ముగింపు క్రీడా పోటీల్లో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండుగులపల్లి పార్కలగండి పెద్దగొల్లగూడెం దమ్మపేట ఈ నాలుగు సెక్టార్లకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన క్రీడాకారులకు వారి చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే క్రీడలు విద్యతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పెరగడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని ప్రతి విద్యార్థి క్రీడల్లోనూ చదువులోనూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కీసరి లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, జనవరి 29 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరితంగా కొనసాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ స్వయంగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి శశికళ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజలను కలుసుకుంటూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, సీసీ రోడ్ల అవసరం, వీధి దీపాల కొరత, పారిశుధ్య సమస్యలు వంటి అనేక అంశాలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలన్నింటినీ గమనించిన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఈ సమయంలోనే వాటికి శాశ్వత పరిష్కారాలు సాధ్యమవుతాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావడమే అని అన్నారు. మహిళలు స్వయం సమృద్ధిగా నిలబడాలంటే రాజకీయాల్లో వారి భాగస్వామ్యం తప్పనిసరి అని 6వ వార్డులో ఆ బాధ్యతను సమర్థంగా నిర్వహించగల నాయకురాలు జూపల్లి శశికళ అని ఆమె గెలిస్తే వార్డు అభివృద్ధికి వేగం వస్తుంది అని పేర్కొన్నారు.

## 19వ వార్డుకు నామినేషన్ వేసిన సోమిశెట్టి

అశ్వారావుపేట రూరల్, జనవరి 29 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 19వ వార్డు కౌన్సిలర్ స్థానానికి బిజెపి పార్టీ నుండి సోమిశెట్టి నర్సింహారావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు బిజెపి నాయకులతో కలిసి నామినేషన్ సెంటర్లో సోమిశెట్టి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి నాయకులు తంబల్ల రవి, గూడా ముత్యాలరావు, దొడ్డా సతీష్, పూచి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## రైతులను ఇబ్బందులు పెడ్తున్న...

### విద్యుత్ ఏఈపై చర్యలు తీసుకోవాలి : మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాధవి

నెల్లికుదురు,జనవరి 29, ప్రభాతవార్త

రైతుల వ్యవసాయ బావులకు విద్యుత్‌ను అందివ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న నెల్లికుదురు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ సిందుపై అధికారులు చర్యలు తీసుకుని రైతుల వ్యవసాయ బావులకు నాణ్యమైన నిరంతర విద్యుత్‌ను అందచేయాలని మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాధవినవీన్‌రావు డిమాండ్ చేశారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ....ప్రస్తుతం రైతులకు నాట్ల సీజన్ కావడం వలన వ్యవసాయ పంపుసెట్ల ద్వార వచ్చే నీటితో దుక్కి దున్నుకోవడం,నాటుకు దుక్కి



తయారు చేసుకోవడం వంటి నిత్య పనులకు నిరంతర విద్యుత్ అవసరమౌతుందన్నారు. కానీ మేచారాజుపల్లి గ్రామంతో పాటు శివారు పెద్ద తండాకు గత 10రోజులుగా వ్యవసాయ బావులకు విద్యుత్ సరిగ్గా అందివ్వడం లేదని,దీనితో దున్నిన దుక్కులు నీరు లేక ఎండిపోతున్నాయని,వచ్చి పోయ్యే విద్యుత్‌తో రైతుల వరినాట్లు దూగడం లేదన్నారు.వచ్చి పోయ్యే విద్యుత్‌తో నాటువేయడానికి వచ్చిన నాటు కూలీలకు కనీసం నారుమడుల్లో నీరు లేకపోవడంతో నాటు వేయడానికి వీలులేక వాయిదా వేసుకోవాల్సి దుస్థితి వస్తుందని దీనితో రైతులు ఇబ్బందులు పడ్తున్నారన్నారు.ఈ విషయాన్ని ఎర్రబెల్లిగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో చెప్పుదామంటే ఏలాంటి జవాబు లేదన్నారు,ఇది ఇలా ఉంటే మేచరాజుపల్లి లైన్‌మెన్ కనుకాచారీ ప్రజలకు అందుబాటులో ఉండదని,ఈ విషయాన్ని ఎన్నిసార్లు నెల్లికుదురు విద్యుత్ ఏఈ సిందుకు తెలిపినా పట్టించుకోవడం లేదని,విషయాన్ని తెలుపుతామంటే ఏఈ కనీసం పోన్‌కూడ లిప్టు చేయదని ఆరోపించారు.తక్షణమే విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఏఈతోపాటు మేచరాజుపల్లి లైన్‌మెన్‌పై చర్యలు తీసుకుని రైతులకు విద్యుత్‌ను అందచేసి ఆదుకోవాలన్నారు.లేని యెడల రైతులతో ధర్నా నిర్వహించడంతోపాటు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## స్నేహం అంటే ఇదేరా....

## ఆపదిలో వదిలేయడం కాదు

### మేమున్నాం మంటూ భరోసా కల్పించడం

### 1986 సం.10వ తరగతి స్నేహితుల చేయూత

నెల్లికుదురు,జనవరి 29, ప్రభాతవార్త

స్నేహం అంటే కేవలం ముచ్చట్లు చెప్పుకోవడం,టైపాస్ చేయడం కాదని స్నేహాన్ని మించింది మరోటి లేదని నిరూపించారు,మండల కేంద్రం నెల్లికుదురు పాఠశాలలో చదువుకున్న 1986 సం.10వ తరగతి పూర్వ స్నేహితులు.వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన 1986,10వ తరగతి బ్యాచ్‌కు చెందిన వెల్లంకి కరుణ ఓ వ్యధితో బాధ పడ్తూ,ఆర్థికంగా లేకపోవడంతో ఈ సమాచారం పోన్‌ద్వార తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆపదిలో వదిలేయడం కాదు,

మేమున్నాం,దైర్యాన్ని కల్పించి విధంగా భరోసా కల్పించడంకోసం నిర్ణయం తీసుకుని ముందుకు నడిచారు.ఈ క్రమంలో హైదరాబాద్ అస్పత్రిలో చికిత్స పొందుతున్న అస్పత్రికి స్నేహితురాలు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.40వేలు అందిదంతో పాటు త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తు,స్నేహానికి ఆదర్శగా నిలుస్తుండాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## ఊపందుకున్న నామినేషన్ల పర్వం

తొర్రూరు జనవరి 29 ప్రభాతవార్త

మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియలో భాగంగా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో రెండోవ రోజు వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ వివిధ పార్టీల అభ్యర్థుల నుండి గురువారం 16 వార్డులకు గాను మొత్తం నామినేషన్లు 51 వచ్చాయని తెలిపారు నామినేషన్ల కేంద్రాన్ని రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల అబ్జర్వర్ ఐఏఎస్ ప్రసాద్ లాల్ సందర్శించి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్ తహసిల్దార్ శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు



## తొర్రూరు వార్త

## ఆధ్యాత్మికత తోనే మానసిక ప్రశాంత

తొర్రూరు జనవరి 29 ప్రభాతవార్త

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని జగద్గురు గీతా ఆశ్రమ వ్యవస్థాపకులు జ్ఞాన చైతన్యానంద స్వామి తెలిపారు. మండలంలోని వెలికట్ట గ్రామ శివారులో నెలకొల్పిన జగద్గురు గీత ఆశ్రమ



21వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాకవి బమ్మెర పోతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైతన్యానంద స్వామి మాట్లాడుతూ.. ఈర్ష్య, అసూయ, ద్వేషాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని,ప్రజల్లో భక్తిభావం పెరిగినప్పుడే మానసిక అశాంతి తొలుగుతుందన్నారు.మనకు అందించిన అమూల్య సంపద భగవద్గీత అని, అది చదివినంతలో సరిపోదని, వంట పట్టించుకొని ఆచరించాలన్నారు. భారతదేశం ఎంతో గొప్పదో చెప్పడానికి భగవద్గీత ఒకటి చాలునన్నారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ సభ్యులు గురిజాల సోమిరెడ్డి, ప్రతి కంఠం వెంకటేశ్వర రాజు, బోయిన రవీందర్, చిత్తలూరి సతీష్, పబ్బోజు వెంకటాచారి, వెంకటేశ్వర్లు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

తొర్రూరు జనవరి 29 ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ 1వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి తాళ్లపల్లి శ్రీలత రమేష్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ 1వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి తాళ్లపల్లి శ్రీలత రమేష్ గౌడ్ మద్దతు దారులతో భారీ ర్యాలీ నిర్వహించి గురువారం డివిజన్ కేంద్రంలోని మాజీ వార్డు కౌన్సిలర్ భూసాని రాములు లతో కలిసి మున్సిపాలిటీ నామినేషన్ల స్వీకరణ



కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా అభ్యర్థి శ్రీలత రమేష్ గౌడ్ మాట్లాడుతూ..పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో ఒకటవ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచామని, తనను ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. విద్యావేత్తగా,బిసి మేధావిగా, తెలంగాణ సామాజిక ఉద్యమ కారునిగా ఈ వార్డు ప్రజలకు సుపరిచితులమని,గత కొంతకాలంగా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు.వార్డులోని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,సంక్షేమ పథకాలు అందేలా,కాలనీలో సిసి రోడ్లు,డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు వంటి సౌకర్యాలు సమకూరేలా కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలు పెద్ద మనసుతో ఆలోచించి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు రేణుక,కాంగ్రెస్ నాయకులు పేరటి యాకూబ్ రెడ్డి,హనుమాండ్ల దేవేందర్ రెడ్డి,రేగూరి వెంకన్న, సంపత్, కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లుల రాకతో తన్మయత్వం

**పోటెత్తిన వట్టెవాగు జాతరవనమంతా నిండిన జనం**
**గద్దెకు చేరిన సమ్మక్కతల్లినేడు తల్లుల సర్వ దర్శనం**

గూడూరు, జనవరి 29, ప్రభాతవార్త







తనువంతా పులకింత...తల్లుల రాకతో తన్మయత్వం...తెలియని భక్తి భావంతో ఊగిపోయిన భక్తజనం...ఇది మండలంలోని వట్టెవాగు సమ్మక్క, సారాలమ్మ మహాజాతరలో గురువారం ఆవిష్కృతమైన ఘట్టం. రెండవ రోజు మహాజాతర సందర్భంగా వనదేవతలను దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తంజనంతో వట్టెవాగు జాతర ప్రాంగణం కిక్కిరిసిపోయింది. గద్దెల ప్రాంగణానికి చుట్టూ రెండు కిలోమీటర్ల మేర ఎక్కడ ఏ చెట్టు నీడన చూసినా తల్లులను దర్శించుకోవడానికి వచ్చిన వారే కనిపించారు. చిన్న పిల్లలు మొదలు వృద్ధుల వరకు జాతరకు తరలిరావడంతో ఆ ప్రాంతమంతా జాతర జనంతో నిండిపోయింది. జనం రద్దీ ఎక్కువగా ఉండడంతో గద్దెల వద్ద దర్శనం కొరకు భారీ క్యూలైన్లు ఏర్పడ్డాయి. గద్దెల ప్రాంగణం కూడా కిక్కిరిసిపోవడంతో తల్లుల దర్శనానికి గంటల కొద్ది సమయం పట్టింది. క్యూలైన్‌లో నిలుచునే ఓపిక లేక కొంతమంది మహిళలతో సహా గద్దెల చుట్టు ఉన్న గ్రిల్స్ ఎక్కి లోపలికి దునికి గద్దెల వద్దకు పరుగులు తీసారు. పూజారులు, వడ్డెలు, వాలంటీర్లు అందుబాటులో లేని సమయంలోనే ఈ పరిస్థితి చోటు చేసుకుంది. లోనికి వెళ్లలేని కొంతమంది గద్దెల ప్రాంగణం బయట ఉన్న జంపన్న గద్దె వద్దనే మొక్కుకొని టెంకాయలు కొట్టి వెళ్లిపోవడం కనిపించింది. జాతర ప్రారంభమైన రోజు సారాలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు, నాగులమ్మ, జంపన్న దేవతలను గద్దెలకు తరలించగా రెండవ రోజు గురువారం ఉదయం దామరవంచ నుండి సమ్మక్క పానుపు గద్దెలకు తరలించారు. ఆ తర్వాత సూర్యుని గుట్ట నుండి వనం తరలించి గద్దెలపై ప్రతిష్టించారు. ఇక అసలైన ఘట్టం గురువారం రాత్రి పూర్తయింది. జాతరకు తూర్పున ఉన్న సూర్యుని గుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దెలను తరలించిన మహత్తర దృశ్యం కనువిందుగా కొనసాగింది. సాయంత్రం సూర్యునిగుట్టకు తరలి వెళ్లిన పూజారులు, వడ్డెలు రహస్యపూజలు నిర్వహించి ఆ తర్వాత కుంకుమ భరిణ రోపంలో సమ్మక్కతల్లిని భారీ ఊరేగింపు మధ్య గద్దెలకు తరలించారు. ఈ సమయంలో జాతర ప్రాంతమంతా పూనకాలతో ఊగిపోయింది. ఊరేగింపు సమయంలో జాతీయ రహదారిపై వాహానాల రాకపోకలు స్థంభించిపోయాయి.

**నేడు దేవతల సర్వదర్శనం:**

వనం నుండి జాతరకు తరలివచ్చి గద్దెలపై కొలువుదీరిన దేవతలను ఈనెల 30న భక్తులు దర్శనం చేసుకోనున్నారు. జాతర ప్రారంభమైన మొదిటి రెండు రోజులు వనదేవతలను వివిధ ప్రాంతాల నుండి గద్దెలకు తరలించడం జరగగా పూర్తి స్థాయిలో కొలువుదీరిన సమ్మక్క, సారాలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు, నాగులమ్మ, జంపన్న దేవతలను భక్తులు దర్శించుకోనున్నారు. ఈ క్రమంలో మూడోరోజు కూడా వట్టెవాగు జాతరకు భక్తజనం పోటెత్తనున్నారు.

## కసీఆర్‌కు సిట్ నోటీసులు దుర్మార్గ రాజకీయానికి నిదర్శనంమాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**పరకాల జనవరి 29 ( ప్రభాత వార్త)**

తెలంగాణ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు సిట్ నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ దిగజారుడు రాజకీయానికి,అధికార మదానికి ప్రత్యక్ష నిదర్శనమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఓ ప్రకటనలో మండిపడ్డారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఒక్క హామీ కూడా అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం,తన వైఫల్యాలను దాచుకోవడానికి కేసీఆర్ పై కక్ష సాధింపు రాజకీయాలను సాగిస్తోందని ధ్వజమెత్తారు. పాలన చేతకాక, ప్రతిపక్ష నాయకులను భయపెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ అసలు ఎజెండా అయిందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి అభివృద్ధి వరకు ప్రతి అడుగులో ప్రజల కోసం పోరాడిన కేసీఆర్ కు సిట్ నోటీసులతో భయపెట్టాలని అనుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ భ్రమేనని అన్నారు.కేసీఆర్ నిజాయితీ,నిబద్ధతపై ప్రజలకు ఎలాంటి అనుమానం లేదన్నారు.ప్రజల మద్దతు కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు, సిట్ నోటీసులు,విచారణల పేరుతో దాడులకు దిగుతోందని అన్నారు.ఇలాంటి నీచమైన రాజకీయ కుతంత్రాలను బిఆర్ఎస్ పార్టీ గానీ, తెలంగాణ ప్రజలు గానీ ఎప్పటికీ సహించరని,కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి త్వరలోనే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.కేసీఆర్‌ను తాకితే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకినట్టేనని, ఈ రాజకీయ వేధింపులకు గట్టి ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు.

## నీరుకుళ్ళ లో ఘనంగా శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం

**ఆత్మకూరు ప్రభాతవార్త జనవరి 29**

నీరుకుళ్ళ గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య, భజన భక్తుల కీర్తనలతో వేలాది మంది భక్తుల సాక్షి గా స్వామివారి కళ్యాణం భక్తిశ్రద్ధలతో సాగింది.ఉప్పునూతల బ్రహ్మాచారి, వద్దేవరం బాబు, వద్దేవరం వేణుగోపాల స్వామి, వద్దేవరం గోపి, వద్యావరం సాయి, వద్యావరం నవ్య వేద పండితులుగా వేదమంత్రాలతో స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భజన తాళాలు,అభినందించారు.నీరుకుల్లా గ్రామంలో నూతన సర్పంచిగా ఎన్నికైన తడక నీరజ శ్రీను స్వామి వారి కళ్యాణ ఏర్పాట్లు అద్భుతంగా నిర్వహించారని గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ..జిల్లా కోర్టు డిప్యూటీ డైరెక్టర్ సి.రాము

**ప్రభాతవార్త సుబేదారి:**

నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ ఆండ్ ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆర్గనైజెషన్ ఆద్వర్యంలో నూతన క్యాలెండర్ ను వరంగల్ జీల్లా కోర్టు డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆండ్ జాయింట్ డైరెక్టర్ సి.రాము. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.మురళిదర్ రావు.చేతులమీదుగ అవిస్కరణ చేయడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జాతీయ అద్యక్ష చైర్మన్ ఎండి.మొహినుద్దీన్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జీల్లా కోర్టు డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రాము పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కె.మురళిదర్ రావు.బి వనజ డి బృందదెవి కె పావణి వి రచ్చిత పి రాజెశ్వరి కె మాదవి మాట్లాడుతూ. ప్రజలకు వారి హక్కులకు భంగం కలగ కుండా అన్యాయం జరగకుండా చూడాలని ఎన్ఎచ్చ్ఆర్సి ఆండ్ డబ్ల్యూ ఈవో సభ్యులకు తెలియపరిచారు.మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆదెర్ల రాదాగోవిందు.రాష్ట్ర ఉపాద్యక్షుడు బెల్లంకొండ శ్రీనివాసరావు బి.కాళ్యాణి కె సంపత్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వి గోవర్ధన్ బి రవిందర్ శ్యామ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

## 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గంట కళావతి

**.నేడు నామినేషన్ దాఖలు..**

**పరకాల జనవరి 29 (ప్రభాత వార్త)**

పరకాల మున్సిపాలిటీ 12 వార్డు నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి గా గంట కళావతి శుక్రవారం నామినేషన్ దాఖలుచేయనున్నారు.మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 30న ముగుస్తుండడం తో పట్టణంలోని వార్డుల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది.బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నాయకత్వంలో కళావతి పదేళ్లుగా క్రమశిక్షణ గల కార్యకర్తగా పని చేస్తున్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలిగా ఉన్న కళావతికి రిజర్వేషన్ కలిసొచ్చింది. జనరల్ మహిళకు రిజర్వు కావడంతో మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆశీస్సులతో కళావతి కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. చివరి రోజు శుక్రవారం తన నామినేషన్ దాఖలు చేయనున్నారు. వార్డులో అనుకూల వాతావరణం.వాతావరణముంది.ఎన్నికల ముందే సానుకూల వాతావరణం ఏర్పడేందుకు గంట కళావతికి వార్డు ప్రజలతో ఉన్న మంచి సంబంధాలే కారణంగా చెప్పుకోవచ్చు.బిఆర్ఎస్




## మేడారం లో బట్టి ఫ్యామిలీ..

**.హన్మకొండ బ్యూరో.జనవరి 29.(ప్రభాతవార్త).**

వన దేవతలను దర్శించుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులు మరియు పి.సి.సి. చీఫ్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దంపతులు.. ఆదివాసీ సాంప్రదాయ కళాకారుల నృత్య ప్రదర్శన ద్వారా స్వాగతం పలికిన మంత్రి దనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర రెవిన్యూ, హోసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.... తదుపరి శ్రీ సమ్మక్క, సారలమ్మ లకు నిలువెత్తు బంగారం తో అమ్మవార్లకు మొక్కులు సమర్పించి అనంతరం సమ్మక్క సారలమ్మ లకు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.

## మంద.కీర్తి భౌతిక దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే,

**కాజిపేట్ జనవరి29(ప్రభాత వార్త)**



43వ డివిజన్ పరిధిలోని జక్కలోది గ్రామానికి చెందిన మంద.కీర్తి మృతి చెందగా ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి,కేఆర్ నాగరాజు అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేశారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్, నిమ్మాని.శేఖర్ రావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ - విక్టర్, డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాశ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదిరిక ఎలీషా, కాంగ్రెస్ నాయకులు సింగరపు బాబ్జీ, శివకుమార్, సింగరపు అచ్యుత్, అనిల్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న మంత్రి పొన్నం

**భీమదేవరపల్లి: జనవరి 29 (ప్రభాత వార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో సమ్మక్క సారలమ్మను బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. కోయ పూజారులు మంత్రికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి నిలువెత్తు బంగారంతో వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పొన్నం మాట్లాడుతూ ములకనూరు లో స్థానిక నాయకులంతా కలిసి సమ్మక్క సారలమ్మ ల జాతర ఘనంగా నిర్వహిస్తున్నారని సమ్మక్క సారలమ్మ జాతర లో గద్దెలపైకి అమ్మవార్లు వచ్చేటప్పుడు ఫైరింగ్ సంప్రదాయం ఇక్కడ 20 సంవత్సరాల క్రితం వరకు ఉండేదని స్థానిక నాయకులు మా దృష్టికి తీసుకొచ్చినప్పుడు డీజీపీ,సిపి గారితో మాట్లాడడం జరిగిందనిగురువారం సాయంత్రం ప్రభుత్వం అమ్మవార్లకు స్వాగతం పలుకుతూ ములకనూరు లో అమ్మవార్లు గద్దెలపైకి వచ్చే ముందు ఫైరింగ్ జరుగుతుంది తెలిపారు.ఇది భక్తుల మనో విశ్వాసం మన సంప్రదాయం అమ్మవార్లకు గౌరవ ప్రదంగా గత 44 సంవత్సరాలుగా అమ్మవారినిలక్షలాది భక్తులు ఇక్కడ అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియను నిశితంగా పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ

**నేటితో ముగియనున్న గడువు..**

**సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**

**పారదర్శకంగా, నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించాలి**



ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

భూపాలపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న రెండో రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల్లో అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన వసతులు, భద్రతా చర్యలు, స్వీకరణ విధానాన్ని ఆయన స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నామినేషన్ల ప్రక్రియ అత్యంత ప్రశాంతంగా, సజావుగా సాగుతోందని వెల్లడించారు. అభ్యర్థులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు.

**చివరి రోజు రద్దీపై ప్రత్యేక దృష్టి..**

నామినేషన్ల స్వీకరణకు నేడు చివరి రోజు కావడంతో, అభ్యర్థుల తాకిడి భారీగా ఉండే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు సిబ్బందిని కేటాయించి క్యూలైన్లను క్రమబద్ధీకరిన్నా చట్టబద్ధమైన విధానాలను కచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి నామినేషన్ వివరాలను, అభ్యర్థి వచ్చిన సమయాన్ని రిజిస్టర్‌లో విధిగా నమోదు చేయాలి" అని అధికారులను ఆదేశించారు.

**శాంతిభద్రతల పర్యవేక్షణ...**

ఎన్నికల నిబంధనల అమలులో ఎలాంటి రాజీ పడకూడదని, పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన భద్రతను పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రక్రియ మొత్తం పారదర్శకంగా సాగేలా చూడాలని రిటర్నింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య

**కిష్టరావుపేటలో విషాదం..**

మహాదేవపూర్, జనవరి 29, ప్రభాతవార్త

మద్యం మహమ్మారి ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. అతిగా మద్యానికి బానిసైన ఓ యువకుడు మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మహదేవపూర్ మండలంలోని కిష్టరావుపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఘటన వివరాల్లోకి వెళ్తే..గ్రామానికి చెందిన చింతకాని గణేష్ అనే యువకుడు గత కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఈనెల 27వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో, తాగిన మైకంలో ఉన్న గణేష్ ఇంట్లోనే పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజిఎం హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో గణేష్ మృతి చెందాడు. మృతుడి తల్లి పోసక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహదేవపూర్ ఎస్ఐ పవన్ కుమార్ కేసు నమోదు చేశారు. మద్యం అలవాటు వల్లే గణేష్ ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని, కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ తెలిపారు.

# వనదేవతల దర్శనం చేసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

భూపాలపల్లి, జనవరి 29, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలం కమలాపురం గ్రామంలో నిర్వహించిన మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ !! భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని వనదేవతల దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. అదేవిదంగా పూజరులకు నూతన వస్త్రాలను బహుకరించడం జరిగింది. అనంతరం చిట్యాల మండలం వెంచరామి గ్రామంలోని పూరేడు గుట్ట జాతరతో పాటు, మొగుళ్లపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో నిర్వహించిన మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో పాల్గొని వనదేవతలను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గండ్ర దంపతులను ఆప్యాయంగా స్వాగతించారు.



# బాధిత కుటుంబాలకు పరామర్శ

బయ్యారం, ప్రభాత వార్త, జనవరి 29.



బయ్యారం మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన కాకతీయనగర్ కు చెందిన కాలసాని బిక్షారెడ్డి కుటుంబాన్ని సర్పంచ్ గుగులోత్ శాంతికిషన్ నాయక్ పరామర్శించి వారి దశ దిన కర్మలలో పాల్గొని వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా బయ్యారం ఎస్సి కాలనీకి చెందిన గంట శ్రీనివాస్ తల్లి గంట లక్ష్మి దశ దిన కర్మల్లో పాల్గొన్నారు. వారి వెంట ములుకూరి వీరారెడ్డి, నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండ రేణుక, నందిపాటి భవాణి, వెంకన్న, తాటి జనార్ధన్, సురేష్, ఆకునూరి సూర్యనారాయణ, రామగిరి వెంకటేశ్వర్లు, బీరెడ్డి శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క తల్లి రాకతో గాల్లోకి కాల్పులు జరిపిన డిసిపి,దార.కవిత

కాజిపేట్ జనవరి29(ప్రభాత వార్త)



మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అమ్మవారిపేట గ్రామం నందు జరుగుతున్న మేడారం సమ్మక్క సారాలమ్మ తల్లి జాతరలో భాగంగా అమ్మవారిని గుట్ట మీదనుండి సమ్మక్క తల్లిని కిందకి తీసుకుని వచ్చే సమయంలో గౌరవ సూచకంగా వరంగల్ పోలీస్ కమీషనరేట్ సెంట్రల్ జోన్ డిసిపి దార.కవిత, తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపి అమ్మవారిని ఆహ్వానించారు మడికొంఇన్స్పెక్టర్, పుల్యాల.కిషన్, కాజిపేట్ మండల్ ఎమ్మార్వో, సిహెచ్.రాజు, స్థానిక కార్పొరేటర్ ,జలగం. అనిత రంజిత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్, కోడూరి.భిక్షపతి, పాలకవర్గం పాల్గొన్నారు.

# కేయూలో అవధాన ప్రక్రియ

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 29 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం 50సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలో భాగంగా తెలుగుశాఖ వరంగల్ పద్య కవిత వేదిక" సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల అవధాన ప్రక్రియ ఫిబ్రవరి 22, 23, 24 తేదీన రాష్ట్రస్థాయిలో నిర్వహించబడుతుంది. దీనికి సంబంధించిన గోడ పత్రికను గురువారం కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి కర్నాటి ప్రతాప్ రెడ్డి, తెలుగు శాఖ అధ్యక్షులు మామిడి లింగయ్య, పాలకమండలి సభ్యులు చిర్ర రాజు, డాక్టర్ రమ, డాక్టర్ సుదర్శన్, అవధాని శ్రీరామ్, తెలుగు శాఖ అధ్యాపక బృందం డా. కర్రే సదాశివ్, డా.బానోత్ స్వామితో కలిసి అవధాన కార్యక్రమ అధ్యాపకులు పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోడపత్రిక ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 29 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ అండ్



ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో మార్చి 9,10లలో రెండు రోజుల జాతీయ సదస్సు లిటరేచర్, లీడర్షిప్ అండ్ ఇన్నోవేషన్ : విమెన్ షేపింగ్ వికసిత్ భారత్ 2047 గోడపత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా అవిష్కరించినట్టు సెంటర్‌ఫర్ విమెన్ స్టడీస్ అండ్ ఏమ్పోవేర్మేంట్ సమన్వయ అధికారిణి డాక్టర్ బి. దీపాజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు సంబందిత రుసుం, కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ నాన్ యూనివర్సిటీ ఫండ్‌లో చెల్లించి పత్రాలు సమర్పించవచ్చు నని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యురాలు డాక్టర్ బి.రమ, ఆచార్య పి.వరలక్ష్మి, ఆచార్య పి.అమరావేణి, డాక్టర్ కే.మమత, ఆచార్య సి.జే.శ్రీలత, ఆచార్య టి.సవితా జ్యోత్స్న, డాక్టర్ ఎం.స్వర్ణలత పాల్గొన్నారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ చూడవచ్చు నని ఆమె అన్నారు.

# గద్దెకు చేరుకున్న సమ్మక్క

మొగుళ్లపల్లి, జనవరి 29, ప్రభాత వార్త:

మండలంలోని ముల్కలపల్లిమొగుళ్లపల్లి గ్రామాల మధ్యనున్న జరిగేమినీ సమ్మక్కసారలమ్మ జాతరలో భాగంగా గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి కంకవనాన్ని గద్దెల పైకి తీసుకోచ్చారు. అలాగే సాయంత్రం బంగ్లాపల్లె రోడ్డు నుండి గోవిందరావుపేట మండలం ఇప్పలగూడెం గ్రామం నుంచి వచ్చిన పూజరులు దనసారి సాంబరావు, దనసారి గట్టయ్యలు సమ్మక్క దేవతను గిరిజన సంప్రాదాయ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు చప్పుళ్లతో బాణాసంచా పేల్చుతూ శివసత్తుల పూనకాలతో జేజేల నినాదాలతో సమ్మక్కను గద్దెకు తీసుకోచ్చారు. సమ్మక్క గద్దెకు చేరుకోవడంతో కాలినడక వచ్చిన భక్తులు, వాహనాలు ఎడ్లబండ్లలో వచ్చి భక్తుల రాకతో జాతర ప్రాంగణం రద్దీగా మారింది. జాతర పరిసరాలు సందడిగా మారాయి. అమ్మవార్లను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జాతర ప్రత్యేక అధికారి బాలకృష్ణ దర్శించుకున్నారు...

